

బస్సులు లేక వెలవెలబోతున్న కరీంనగర్ బస్టాండ్

బస్సులన్నీ పోచంపాడ్‌కే..


● ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

3

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

కరీంనగర్

శుక్రవారం ○ 11-8-2017




మన నగరం నుంచి మహానటుడిగా..

● కరీంనగర్‌లో పుట్టి.. హిందీ చిత్రసీమలో అడుగిడి..
● నటుడిగా, దర్శకుడిగా రాణించిన పైడి జయరాజ్..

2

పైడి జయరాజ్.. మన నగరం నుంచి మహానటుడిగా ఎదిగిన వ్యక్తి.. సినిమాలంటేనే పూర్తిగా తెలియని కాలంలో కరీంనగర్ నుంచి ముంబైకి వెళ్లారు.. మూకీ సినిమాల ద్వారా తన నటనా ప్రస్థానాన్ని ప్రారంభించారు.. 167 చిత్రాల్లో కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించారు.. 1980లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు.. ఆగస్టు 11న ఆయన వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం

-కరీంనగర్ కల్చరల్





రోడ్డుపై వెళ్తుంటే... పక్కనుంచి మిమ్మల్ని తాకినట్టుగా సర్రున ఓ బైక్ దూసుకెళ్తుంది.. 18 ఏళ్లు కూడా నిండని వారు ఆ బైక్ నడుపుతూ కనపడతారు.. కరీంనగర్‌లో ఇలాంటి దృశ్యాలు సర్వ సాధారణంగా కనిపించేవి.. కొన్ని రోజులుగా పరిస్థితి మారింది.. మైనర్లు, యువకుల ఆగడాలకు పోలీసులు ముకుతాడు వేస్తున్నారు.. నగరంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి మైనర్లు, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుంటున్నారు.. వారికి కౌన్సెలింగ్ నిర్వహించి జరిమానా విధిస్తున్నారు.. సరైన ధ్రువపత్రాలు లేకున్నా ఇదే శిక్ష.. ఏడునెలల్లో కరీంనగర్‌లో ట్రాఫిక్ పోలీసులు ఎనిమిది వేల మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి 42 లక్షల 94 వేల 150 రూపాయలు జరిమానా విధించారు. ఇందులో 168 మందికి ఒక రోజు నుంచి 15 రోజుల వరకు జైలు శిక్ష విధించారు. డ్రంకెన్ డ్రైవ్ కింద 1,242 కేసులు నమోదు చేశారు. దీంతో వాహనాదారులు జాగ్రత్త పడుతున్నారు.. మైనర్లకు వాహనాలు ఇచ్చేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారు..

-కరీంనగర్ క్రైం

దూకుడుకు ముకుతాడు



6

● నిబంధనల ఉల్లంఘనులపై కొరడా
● అన్ని రకాల పత్రాలు తప్పనిసరి...
● మైనర్లు, యువతకు కౌన్సెలింగ్
● ఏడు నెలల్లో 8,814 కేసులు నమోదు
● 42.94 లక్షల జరిమానా, 168 మందికి జైలు శిక్ష

జోరుగా ఇసుక దందా...

● ఐదు రోజుల్లో 30 లారీల పట్టివేత
● ప్రత్యేక బృందాలతో తనిఖీ

రవాణాశాఖ కార్యాలయ ఆవరణలో ఉన్న ఇసుక లారీలు



-తిమ్మాపూర్

6

శాంతితోనే అభివృద్ధి..

● పోలీసు కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి
● షాషామహల్, అమీర్ నగర్‌లో కార్డన్ సెర్చ్
● ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్

-కరీంనగర్ క్రైం

20

ప్రభుత్వ డ్రైవర్ల సమస్యలు ఎన్నో..

● గుర్తింపునకు నోచుకోవడం లేదని ఆవేదన

ఉద్యోగ పర్వం

జగిత్యాల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహించేది 9 గంటలే కాగా తమకు మాత్రం 24 గంటల డ్యూటీ అయిపోయిందని ప్రభుత్వ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంత కష్ట పడ్డా తమకు సరైన వేత నా లు కానీ, అలవెన్సులు కానీ, కనీసం గు ర్తింపైనా లేదని డ్రైవర్లు వాపోతున్నారు. ప్రభుత్వ డ్రైవర్ల వృత్తి సమ స్యలపై జగిత్యాల జిల్లా రెవెన్యూ ఉద్యోగుల అధ్యక్షుడు ఎండీ వకీల్ పలు విషయాలు వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, మున్సిపల్, వైద్య, ఆరోగ్య శాఖ, సహకార, ఆర్థిక, డీఆర్‌డీఏ, బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్‌లు, రోడ్లు, భవనాల శాఖ, ఎస్సారెస్పీ, నీటి పారుదల, విద్యాశాఖ, ఎక్సైజ్, పంచాయతీ రాజ్ తదితర ప్రభుత్వ శాఖల్లో డ్రైవర్లుగా ఎంతో మంది పని చేస్తు న్నారు. ఎంత సర్వీసు ఉన్నా ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు, ప్రత్యేక అలవెన్సులు, అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వకపోగాతమను గుర్తించే ఏ కార్యక్రమం ఇప్పటి వరకు ప్రభుత్వాలు చేపట్టలేదనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేతనాలు, అలవెన్సులూ తక్కువే..

వేతనాల విషయంలో ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చినప్పుడు డ్రైవర్లకు చాలా తక్కువ. 9వ పీఆర్‌సీలో వీరికి ఎలాంటి మేలు జరుగలేదు. వీరు రూ.10,300 మూల వేతనం కోరితే పీఆర్‌సీ రూ. 8440 మాత్రమే సిఫార్సు చేసింది. స్పెషల్ అలవెన్సు రూ.650 కోరి తే రూ.350 మాత్రమే ఇచ్చింది. త్వరలో ప్రకటించనున్న పదో పీఆర్‌సీలోనైనా వీరికి రూ.11,200 బేసిక్‌పేగా ప్రారంభిస్తూ వీటితో పాటు స్పెషల్ అలవెన్సులు రెట్టింపు ఇవ్వాలి. ప్రమాదంలో మరణిస్తే కేవలం రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా మాత్రమే చెల్లిస్తున్నారు. దీన్ని రూ. 10 లక్షలకు పెంచాలి. తీవ్రంగా గాయపడితే రూ.5 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ డ్రైవర్లందరికీ ఏడాదికి రూ.6000 యూనిఫాం అలవెన్సు ఇవ్వాలి. స్పెషల్ టీఏ ప్రస్తుతం నెలకు రూ.275 జీఓ ఎంఎస్ నెం. 279 తేది : 15-10-2005 ప్రకారం ఇస్తున్నారు. గత పీఆర్‌సీ ఇంకా 50 శాతం పెంచాలని సిఫార్సు చేసినా కేవలం రూ.50 మాత్రమే పెంచారు. కనుక ఈ పదో పీఆర్‌సీలో కనీసం రూ.1000 ఇవ్వాలి. కార్పొరేషన్లలో పని చేసే డ్రైవర్లకు మోటార్ సైకిల్ పెట్రోల్ అలవెన్సు రూ.750 నుంచి రూ.1500 పెంచాలి. సెలవు రోజుల్లో డ్యూటీకి హాజరైన డ్రైవర్లకు ప్రస్తుతంఇస్తున్న రెమ్యూనరేషన్ రూ. 50 నుంచి రూ.100 వరకు పెంచాలి. ప్రైవేటీ కరణ విధానాల్లో భాగంగా ప్రభుత్వ వాహన డ్రైవర్ల రిక్రూట్ మెంట్లలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో డ్రైవర్ల నియామకాలులేక ఉన్న డ్రైవర్లకు పని భారం అధికమై సతమత మవుతున్నారు.మండల కేంద్రాల్లో ప్రభుత్వ శాఖల అధికారులకు వెహికిల్ అలవెన్సులు మంజూరు చేస్తుండటంతో వారు ప్రైవేట్‌గా వాహనాలను టాక్సీకి తీసుకుంటూ పనులు వెళ్లదీసుకుంటున్నారు. ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు నెలకు రూ.12 వేల నుంచి రూ.18 వేలు చెల్లిస్తున్న ప్రభుత్వం ప్రభుత్వ సర్వీసుల్లోకి కొత్తగా డ్రైవర్ల నియామకాలను మాత్రం చేపట్టడం లేదు.

ప్రైవేటీకరణ విధానానికి స్వస్తి చెప్పాలి


● జగిత్యాల జిల్లా రెవెన్యూ ఉద్యోగుల అధ్యక్షుడు ఎండీ వకీల్



ప్రభుత్వ డ్రైవర్ల బతుకులపై దృష్టి సారించి వేతనాలు, అలవెన్సులు మెరుగుపరచడంతో పాటు ప్రైవేటీకరణ విధానానికి స్వస్తి చెప్పాలి. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లోని కార్యాలయాల్లో డ్రైవర్ల నియామకాలు చేపట్టి పని భారం తగ్గించాలి. డ్రైవింగ్ కాకుండా ఇతర పనులు చూస్తున్న ప్రభుత్వ డ్రైవర్లకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.

మన నగరం నుంచి

సందర్భం
నేడు పైడి జయరాజ్ వర్ధంతి



మహానటుడిగా..

● కరీంనగర్‌లో పుట్టి.. హిందీ చిత్రసీమలో అడుగిడి..

● నటుడిగా, దర్శకుడిగా రాణించిన జయరాజ్..

కరీంనగర్‌లో పుట్టి... సినిమాలపై మోజుతో ముంబైకి వెళ్లి.. మూకీ సినిమాలతో తన ప్రస్థానాన్ని ప్రారంభించి 167 సినిమాల్లో కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించారు పైడి జయరాజ్.. పలు సినిమాలకు నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరించారు.. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 1980లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరించింది.. మనం మరిచిపోయిన మహానటుడి గురించి ప్రత్యేక కథనం ఆయన వర్ధంతి సందర్భంగా..

కరీంనగర్ కల్చరల్: భారతీయ సినిమా రంగానికి తెలంగాణ నుంచి అందులో కరీంనగర్ జిల్లా నుంచి వెళ్ళిన ఆణిముత్యం లాంటి నటుడు పైడి జయరాజ్. సెప్టెంబర్ 28, 1909లో కరీంనగర్‌లో జన్మించిన జయరాజ్ హైదరాబాద్ నిజాం కళాశాలలో చదివి సినిమాలపై మోజుతో 1928లో ముంబాయి చేరుకున్నారు. 2000 సంవత్సరం ఆగస్టు 11న ఆయన మరణించారు. శుక్రవారం జయరాజ్ వర్ధంతి సందర్భంగా జయరాజ్ చరిత్ర, ఆయనతో గల అనుభూతుల్ని సినీ విమర్శకుడు, కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ వారాల ఆనంద్ ఆంధ్రజ్యోతితో ఇలా పంచుకున్నారు.

● మూకీ సినిమాల నుంచి నట ప్రస్థానం..

1928లో జయరాజ్ బాంబే వెళ్ళి మూకీ సినిమాల్లో హీరోగా నటించి జీవితాంతం హిందీ సినిమా రంగం భూమికగా ఎదిగి దేశ వ్యాప్తంగా పేరు గడించారు. 70 ఏళ్ళ పాటు సినిమా రంగంలో వెలుగొందిన గొప్ప నటుడు. 1931లో అలంఆరాతో భారతీయ సినిమా రంగం మాటలు నేర్వక ముందే మూకీ యుగంలోనూ సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును 1980లోనే అందుకొని టవరింగ్ పర్సనాలిటీగా నిలిచారు. దర్శకుడిగా, నిర్మాతగా కూడా ఆయన చెరగని ముద్ర వేశారు.



● 167 చిత్రాల్లో నటుడిగా....

జయరాజ్ 11 మూకీ, 156 టాకీ సినిమాల్లో హీరోగా అనేక సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించారు. దర్శకుడిగా 1945లో ప్రతిమ, 1951లో సాగర్, 1959లో రాజ్‌ఘర్ సినిమాలకు దర్శకత్వం వహించారు. నిర్మాతగా పీజే ఫిల్మ్ యూనిట్ బానర్ మీద నర్గీస్ కథా నాయికగా సాగర్ సినిమాను నిర్మించారు. హిందీ, ఉర్దూ, గుజరాతీ, మరాఠీ భాషల్లో నటించిన జైరాజ్ 1990లో ఖూన్‌భరీమాంగ్ టీవీ సీరియల్‌లో కూడా నటించారు. తెలుగులో సుప్రసిద్ధ నటుడు చిత్తూరు నాగయ్యతో కలిసి ఒక సినిమాను నిర్మించాలనుకున్నా ఆయన మరణంతో ఆ ప్రాజెక్టు చేయలేక పోయారు. 1975లో తెలుగు వాళ్ళలో బీఎన్ రెడ్డికి ఫాల్కే అవార్డు రాగా 1980లో ఆ అవార్డు అందుకున్న తెలంగాణ చెందిన తొలి వ్యక్తి జయరాజ్. అర్థవంతమైన సినిమాలను ప్రదర్శిస్తూ ఉత్తమ సినిమాలను ప్రజల వద్దకు తీసుకవచ్చే కృషిలో ఉన్న కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ తొలిసారి పైడి జయరాజ్ గురించి రాష్ట్ర స్థాయిలో వ్యాసాలు రాసి, టీవీల్లో చెప్పి రేడియో ప్రసంగాలు చేసి ఆయన గొప్పదనాన్ని ప్రజానీకం ముందుకు తెచ్చింది. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కూడా జయరాజ్‌కు ప్రతిభను గుర్తించలేదు.. పైడి జయరాజ్ పేరిట జాతీయ స్థాయిలో ఒక సినిమా అవార్డును ప్రభుత్వం నెలకొల్పాలి. ఆయన పేరిట స్మారక మందిరం ఏర్పాటు చేయాలి.



వారాల ఆనంద్

జయరాజ్ స్మారక కళామందిరం ఏర్పాటు చేయాలి...

● పొన్నం రవిచంద్ర, కఫిసా కార్యదర్శి



తెలంగాణ కీర్తిని దశ దిశలా చాటిన పైడి జయరాజ్ స్మారక కళా మందిరాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. కరీంనగర్ ఫిలిం సొసైటీ కూడా ఆయన చరిత్రను, సినిమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. ఆయన పేరుపై ఓ జాతీయ అవార్డు నెలకొల్పి అర్హులైన వారికి అందించాలి. మనమంతా గౌరవించదగ్గ గర్వించదగ్గ వ్యక్తి జయరాజ్.

ధర్మపురి ఆలయ సమాచారం

ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో వసతి సౌకర్యాలు

ధర్మశాలలు (కాటేజీలు): (24గంటలకు)

1) ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ.750
2) నాన్ ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ. 400
3) ఎ/సి సూట్స్ (దేవాలయం వెనుక)	రూ. 750
4) టి.టి.డి వసతి గదులు	రూ. 150
5) ఎస్.ఆర్.ఆర్. ధర్మశాల వసతి గదులు	రూ. 150

హరిత హోటల్ (టూరిజం):

1) ఎ/సి గదులు	రూ. 1,050
2) నాన్ ఎ/సి గదులు	రూ 600

ఫోన్ నెంబర్లు:

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం	08724-273227
శ్రీలక్ష్మీ నరసింహ స్వామి సదన్	08724-273888
టీటీడీ ధర్మశాల	08724- 273253



దేవస్థానం కార్యనిర్వాహణాధికారి	: 9491000706
హరిత హోటల్ యూనిట్	: 8499830816

మఠం: ధర్మపురి శ్రీ మఠం

ధర్మపురికి చేరుకునే రోడ్డు మార్గాలు:

ఆదిలాబాద్ జిల్లా నుంచి రాయపట్నం ఎన్‌హెచ్ 63 మీదుగా, కరీంనగర్ నుంచి రాయపట్నం హైవే మీదుగా, నిజామాబాద్ నుంచి జగిత్యాలమీదుగా ఎన్‌హెచ్ 63పైన ధర్మపురి క్షేత్రానికి చేరుకోవచ్చు.

- ధర్మపురి

దసరా సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

● పాతూరి రాజిరెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు



ఉద్యోగి వాయిస్

వెల్గటూర్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపకల్పన చేసి రాబోయే దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి. సుమారు 20 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభిస్తాయి. పర్యవేక్షణ పెరిగి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. అర్హత గల స్కూల్ అసిస్టెంట్‌లకు 40 శాతం కోటా మేరకు జీవో నంబర్ 302ను పునరుద్ధరించి జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి కల్పించేలా చట్టం చేయాలి. విద్యార్థుల నమోదు ప్రాతిపదికన ప్రతి మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంతో పాటు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా నిబంధనలు రూపొందించాలి.

కేసీఆర్‌ను విమర్శించే హక్కు జైపాల్‌రెడ్డికి లేదు

● కరీంనగర్ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్

కరీంనగర్ అర్బన్: కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో జైపాల్‌రెడ్డి కరీంనగర్ పట్టణ అభివృద్ధికి 300 కోట్ల రూపాయలు ఇస్తానని ఒక్క పైసా ఇవ్వలేదని, ఇప్పుడు వైద్య కళాశాల విషయంలో కేసీఆర్‌ను విమర్శించే నైతికహక్కు అతనికి లేదని కరీంనగర్ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ విమర్శించారు. ఆయన ఆర్‌లండ్‌బీ అతిథిగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాటి యూపీఏ హయాంలో కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన జైపాల్‌రెడ్డి వద్దకు అప్పటి ఎంపీ పొన్నం ప్రభాకర్, మేయర్ డి శంకర్, కార్పొరేటర్లను ఢిల్లీకి తీసుకు వెళ్లారని కరీంనగర్ అభివృద్ధికి 300 పేజీల డీపీఆర్‌తో వెళ్లి మంత్రికి విన్నవించగా 300 కోట్లు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని అన్నారు. 300 కోట్లు వస్తాయని మురిసిపోయిన కాంగ్రెస్ నాయకులు సంబురాలు కూడా చేసుకున్నారని, కాని మూడు రూపాయలు రాలేదని ఎద్దేవా చేశారు. జైపాల్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలకటం కాదు అడ్డుకోవాలని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీని విస్మరించలేదని, కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్‌లో అసంపూర్తిగా ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులకు 25 కోట్లు మంజూరు జీఓ విడుదలయిందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని మున్సిపల్ కార్పొరేషన్‌లకు 100 కోట్ల నిధులు మంజూరు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం, హౌజింగ్‌బోర్డు కాలనీలో మిషన్ భగీరథ కింద వాటర్ టాంక్‌ల నిర్మాణం త్వరలో జరుగుతుందన్నారు. పొన్నం ప్రభాకర్ దీక్షలకు రోజుకో నాయకుడు జానారెడ్డి, జీవన్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చివరగా జైపాల్‌రెడ్డిలు శిబిరానికి వచ్చి షోలు ఇచ్చారని, కాంగ్రెస్‌లో సీఎం పదవుల కోసం వీరంతా పోటీ పడుతున్నారని వీరందరికి కోదండరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మహ్మద్ ఆరిఫ్, కార్పొరేటర్లు వై సునీల్ రావు, కర్రె లింగయ్య, కంసాల శ్రీనివాస్, నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, పెండ్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులన్నీ పోచంపాడ్ సీఎం సభకు

● బస్సుల కోసం ప్రయాణికుల పాట్లు ● కానరాని పల్లెవెలుగు బస్సులు ● ఆటోలే శరణ్యం..


టవర్‌సర్కిల్: ఆర్టీసీ బస్సులన్నీ సీఎం కేసీఆర్ నిర్వహించిన పోచంపాడ్ ఎస్సారెస్పీ పునరుజ్జీవ సభకు తరలి వెళ్లాయి. ఆర్టీసీ ఉమ్మడి రీజియన్‌లో 950 బస్సులు ఉండగా అవి 327 రూట్లలో తిరు గుతూ రోజూ 5.76 లక్షల మంది ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చేవి. సీఎం సభకు రీజియన్ నుంచి సుమారు 650 బస్సులను టీఆర్‌ఎస్ నేతలు బుక్ చేసుకున్నారు. దీంతో గురువారం ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. రీజియన్‌లోని 650లు పోచంపాడ్‌కు వెళ్లగా మిగిలిన 300 బస్సులు మాత్రమే రోడ్డెక్కాయి. అందులో చాలా బస్సులు సూపర్‌లగ్జరీ, ఇంద్ర, గరుడ బస్సులు ఉండడంతో అవి ప్రధాన పట్టణాలకు నడిచాయి. కొన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులు మాత్రం నడిచాయి. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణికులు బస్టాండ్లలో పాట్లు పడ్డారు. కరీంనగర్ బస్టాండ్ ప్రాంగణం ప్రయాణికలతో కిక్కిరిసి పోయింది. బస్సులు సీఎం సభకు వెళ్తాయని తెలియని వారు ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంపై విమర్శలు కురిపించారు. ఉదయం వేళల్లో పాఠశాలలకు వెళ్లే ఉపాధ్యాయులు కొందరు బస్సులు లేకపోవడంతో తిరిగి ఇండ్లకు వెళ్లిపోయారు. బస్టాండ్‌లో ఒక్క హైదరాబాద్ ప్లాట్‌ఫాంపై మాత్రమే సూపర్‌లగ్జరీ, ఇంద్ర బస్సులు కనిపించాయి. వరంగల్, నిజామాబాద్, గోదా వరిఖని, సిరిసిల్ల ప్రాంతాలకు బస్సులు లేక ప్రయాణికులు చాలా ఇబ్బంధులు పడ్డారు. బస్సులు వస్తాయో, రావో తెలియక గంటల కొద్ది వేచి చూశారు. రెండు, మూడు గంటలకు ఒక్కో బస్సు రావటంతో సీట్ల కోసం ప్రయాణికులు ఎగబడ్డారు. ఇక పల్లెలకు అసలు బస్సులే నడవలేదు. గ్రామాలకు వెళ్లే బస్సులే లేవని గ్రహించిన ప్రయాణికులు తిరిగి ఇంటికి వెళ్లడం లేదా ఆటోలను ఆశ్ర యించారు.



బస్సులు లేక ఖాళీగా ఉన్న ప్లాట్‌ఫాంలు

గంటల కొద్ది వేచి ఉన్నాం...

డి రాజ్‌కుమార్, ప్రయాణీకుడు



పని నిమిత్తం ఉదయం ఆటోలో కరీంనగర్‌కు వచ్చాను. తిరిగి హుస్నాబాద్‌కు వెళ్లాలని బస్టాండ్‌కు వస్తే గంటలు గడుస్తున్నా ఒక్క బస్సు రావటం లేదు. బస్సులు వస్తాయో రావో తెలియని పరిస్థితి. అధికారులు ఏలాంటి ఏర్పాట్లు చేయకపోవడం అన్యాయం.

బస్సులు రావడం లేదు...

కె రవీంద్రాచారి, ప్రయాణికుడు



బస్టాండ్‌లో గంటలు గడుస్తున్నా ఒక్క బస్సు రావడం లేదు. బస్సులన్నీ సభలకు పంపి ప్రయాణికుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సంబంధిత అధికారులు చేయకపోవడం శోచనీయం. బస్సులు సభకు వెళ్తున్నాయని అధికారులు ప్రకటించాల్సి ఉండే. కొందరైనా ప్రయాణాలను వాయిదా వేసుకునేవారు.

తరలిపోతున్న ప్రాజెక్టుల సాధన కోసం ఉద్యమిస్తా..

సీఎం కేసీఆర్‌కు పొన్నం బహిరంగ లేఖ

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ఉభయ కరీంనగర్ జిల్లా అభివృద్ధి విషయంలో, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎలా అంకితభావంతో ఉద్యమించానో అలానే కరీంనగర్‌కు ప్రభుత్వ మెడికల్ కాలేజీ సాధనలో కూడా ముఖ్యమంత్రి ప్రకటన చేసి ఎన్‌ఓసీ ఇచ్చే వరకు పోరాటాన్ని కొనసాగిస్తానని ప్రకటిస్తూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ఈ మేరకు గురువారం లేఖను ఆయన మీడియాకు విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో నా పాత్ర శభాష్ అని ఎలా ప్రకటించారో.. ఈనాడు కరీంనగర్ జిల్లా అభివృద్ధికి తాను చేస్తున్న పోరాటంలో భాగంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాను ప్రభుత్వానికి పదే పదే గుర్తు చేసి చివరకు ప్రత్యక్ష పోరాటం చేపట్టినా స్పందించక పోవడం ఉద్యమానికి ఊపిరిపోసిన కరీంనగర్ ప్రజలను వంచించినట్టేనని లేఖలో పేర్కొనారు. హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ వద్ద దివంగత నేత వెంకటస్వామి (కాకా) విగ్రహావిష్కరణ సందర్భంలో మొదటిసారిగా మిమ్మల్ని కలిసినప్పుడు, కరీంనగర్‌లో 2014 ఆగస్టు 5న ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని మీరిచ్చిన హామీని గుర్తు చేశానని, త్వరగా కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కెకె, వివేక్‌ల సమక్షంలో కోరానని పేర్కొన్నారు. ఒక సంవత్సరం గడిచిన తరువాత ఎలాంటి పురోగతి లేనందున జీవన్‌రెడ్డితో కలిసి 2015 ఆగస్టు 5న గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ ద్వారా ప్రభుత్వానికి రెండవసారి గుర్తు చేశానని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన హామీ రెండు సంవత్సరాలు గడిచి పోయినా మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఎలాంటి చర్యలు ప్రారంభించక పోవడంతో 2016 ఆగస్టు 5న కరీంనగర్ ఒకటవ పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేశానని పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ మెడికల్ కాలెజి విషయంలో జిల్లాలోని రాజకీయ పార్టీల నాయకులందరం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి కరీంనగర్‌కు మెడికల్ కాలెజి ఆవశ్యకత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాటను నిలుపుకోవాలని కోరుతూ అఖిల పక్షం ద్వారా మీకు లేఖ రాశానన్నారు. సమాజ అభివృదిఇలో విద్యతో పాటు వైద్యం ప్రాముఖ్యత తెలిసిన విద్యార్థి నాయకునిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన మొదటి సంవత్సరమే కరీంనగర్ హాస్పిటల్‌లో ప్లేట్‌లేట్స్ సపరేటర్ కొనుగోలు కోసం రూ.30 లక్షలు ఎంపీ నిధులు మంజూరు చేశానన్నారు. సీఆర్‌పీ పరికరం కొనుగోలుకు, హాస్పిటల్ అభివృద్ధికి నిరంతరం సమీక్షించడమే కాక హాస్పిటల్‌కు అనుబంధంగా కేంద్ర నిధులతో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసి అదే హాస్పిటల్‌లో 150 పడకలతో మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు రూ.20 కోట్లు కేంద్ర బడ్జెట్ మంజూరు చేయించానన్నారు. కరీంనగర్ జిల్లాతో పాటు పక్క జిల్లాల ప్రజలకు ప్రధాన ఆసుపత్రి ద్వారా మరింత మెరుగైన సేవలు అందాలంటే ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు వల్లనే సాధ్యమని గ్రహించి, ఆనాడు ఆంధ్రా పాలకుడైనప్పటికి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని ముల్కనూర్ సభలో కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు చేయాలని కోరగా ఆయన మంజూరుకు అంగీకరిస్తూ ప్రకటించారని తెలిపారు. అప్పటి కలెక్టర్ స్మితాసబర్వాల్ మెడికల్ కాలెజి ఏర్పాటుకు అవసరమైన 350 పడకల ఆసుపత్రి, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఎల్‌ఎండీ వద్ద 20 ఎకరాల ప్రభుత్వ స్థలం అలాట్ చేస్తూ కాలేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో 2014 ఆగస్టు 5న కరీంనగర్‌కు వచ్చిన మీరు స్వయంగా కరీంనగర్‌లో మెడికల్ కళాశాల మంజూరు చేస్తానని ప్రకటించారని పేర్కొన్నారు. అప్పటి నుంచి పలుమార్లు కళాశాల విషయమై మిమ్మల్ని కోరినప్పటికి ఎలాంటి చర్యలు లేనందున మాతా శిశు సంక్షేమ వైద్యశాల ప్రారంభోత్సవానికి 20 జులై 2017న కరీంనగర్ వచ్చిన వైద్యశాల మంత్రి లక్ష్మారెడ్డిని తాను కలిసి మెడికల్ కాలేజీకి సంబంధించిన పత్రాలన్నింటిని ఇచ్చి ఆగస్టు 4వ తేదీ లోగా మెడికల్ కళాశాల మంజూరుకు ప్రకటన లేదా, ఎన్‌ఓసీ విడుదల చేయకుంటే ఆగస్టు 5 నుంచి ఆమరణ దీక్ష చేపడతానని చెప్పానన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేనందు వల్ల ఆగస్టు 5న ఇందిరాచౌక్‌లో పోలీస్ అనుమతి ఇవ్వనందు వల్ల మంకమ్మతోటలోని తన నివాసం ఎదుట దీక్ష చేపట్టినట్లు లేఖలో తెలిపారు. దీక్షను టీఆర్‌ఎస్ నాయకులు అపహాస్యం చేస్తూ మాట్లాడటం, స్వయంగా జిల్లా మంత్రి ఈటల రాజేందర్ గతంలో ముఖ్యమంత్రి తిరసర్కించాడని చెప్పడం జిల్లా ప్రజలను మోసగించడమే అన్నారు. ఒకవేళ అప్పుడు ప్రభుత్వం తిరస్కరించినట్లు ఎలాంటి డాక్యుమెంట్లు ఉన్నా జిల్లా ప్రజలకు బహిర్గతం చేయాలన్నారు. మిడ్ మానేర్ నిర్వాసితులకు వేములవాడ రాజన్న సమక్షంలో మీరు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తానని ప్రకటించి ఆ తర్వాత నిబంధనలు అడ్డుగా వస్తున్నాయని క్షమాపణలు కోరారని, అదే పద్ధతిలో మీరు కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయదలచుకొనట్టయితే బహిరంగంగా జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కోరారు. మీ మొదటి పర్యటనలో కరీంనగర్‌ను లండన్, న్యూయార్క్, డల్లాస్, బృందావన్ గార్డెన్‌లా చేస్తానని ప్రకటించారని పేర్కొన్నారు. ఈ జిల్లాకు సంబంధించి హార్టికల్చర్ యూనివర్సిటీ, లెదర్ పార్కు, సైనిక్ స్కూల్, టెక్స్‌టైల్ జోన్ ఇతర జిల్లాకు తీసుకు పోయారన్నారు. అయినప్పటికీ ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. ముఖ్యమంత్రికి ఈ బహిరంగ లేఖ ద్వారా జిల్లా ప్రజలకు తెలియజేయునది సిద్దిపేట, మహబూబ్‌నగర్, రామగుండం, జగిత్యాల, సిరిసిల్లలో కూడా మెడికల్ కాలేజీలు రావల్సిందే కాని మూడు సంవత్సరాల కింద ప్రకటించిన కరీంనగర్‌కు మెడికల్ కాలేజ్ కావాలా వద్దా జిల్లా ప్రజా ప్రతినిధులు స్పష్టం చేయాలని లేఖలో కోరారు.

‘లైబ్రేరియన్‌ల రాష్ట్ర సదస్సుకు తరలిరావాలి’

కరీంనగర్ కల్చరల్: గ్రంథాలయ పితామహుడు ఎస్‌ఆర్ రంగరాజన్ 125వ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగే లైబ్రేరియన్‌ల రాష్ట్ర సదస్సుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి లైబ్రేరియన్లు తరలి రావాలని తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ముదుగంటి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, పౌర గ్రంథాలయ శాఖా పరిషత్ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, సంచాలకుడు రమణకుమార్ తొలిసారి ఈ సదస్సు నిర్వహించాలని నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రవీంద్ర భారతిలో ఉదయం 11 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, అతిథులుగా ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ రమణాచారి, దేశపతి శ్రీనివాస్, తెలుగు యూనివర్సిటీ వీసీ సత్యనారాయణలు పాల్గొంటారని పేర్కొన్నారు.

నగరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

గణేశ్‌నగర్: నగరంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ ఏడీఈ అశోక్ గురువారం ఒక ప్రక టనలో తెలిపారు. టౌన్-5 సెక్షన్ పరిధిలోని కాపు వాడ, మారుతీనగర్, శనివారం మార్కెట్, అశోక్ నగర్, టౌన్-1 సెక్షన్ పరిధిలోని డాక్టర్స్ స్ట్రీట్, సవరన్‌స్ట్రీట్ ఏరియాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

సోదరభావం కోసం బైక్ ర్యాలీ


మాట్లాడుతున్న బైక్ ర్యాలీ బాధ్యులు

కరీంనగర్ కల్చరల్: ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని విద్యార్థులు చదువుతోపాటు జీవన నైపుణ్యాలు సాధించాలని కోరుతూ ఇద్దరు వ్యక్తులు అమలాపురం నుంచి వారణాసి వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. నిన్న వరంగల్ చేరుకున్న వీరు గురువారం కరీంనగర్ రాగా వారధి ఫౌండేషన్ బాధ్యుడు రమేశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాలలో వారికి స్వాగతం పలికారు. పవన్ ఆకొండి, గోపాలకృష్ణ. వీరిద్దరు ప్రముఖ మనోవికాస శిక్షకులు గంప నాగేశ్వర్‌రావు, ఆకెళ్ల రాఘవేంద్ర శిష్యులు. ఈ సందర్భంగా ఇరువురూ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం జి మోహన్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

27న పోపా కమిటీ ఎన్నికలు

సుభాష్‌నగర్: జిల్లా విభజన అనంతరం ఏర్పడిన పరిణామాల దృష్ట్యా జిల్లా పద్మశాలి అఫిషీయల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్(పోపా) జిల్లా నూతన కమిటీ ఎన్నికలను 27న నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు చేరాల మల్లిఖార్జున్‌దేవ్ తెలిపారు. గురువారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 26న నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ నిర్వహిస్తారని తెలిపారు. ఎన్నికలు అనివార్యమైతే 27న పోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. సభ్యులందరూ ఎన్నికల్లో పాల్గొని కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి మోర రాజేశం, ఎన్నికల అధికారి పచ్చునూరి నర్సయ్య, సభ్యులు ఎం లక్ష్మీపతి, వి సత్యనారాయణ, కళ్యాడపు కిష్టయ్య పాల్గొన్నారు.

రేపు మూడు పాళీలు పుస్తకావిష్కరణ

కరీంనగర్ కల్చరల్: తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత బ్యాంకు మేనేజర్, కవి వీఆర్ గణపతి రచించిన మూడు పాళీలు పుస్తకావిష్కరణ శనివారం సాయంత్రం 3:30 గంటలకు ఫిలింభవన్‌లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుర్రాల మాధవ్, ప్రచార కార్య దర్శి బొమ్మకంటి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కలువకుంట రామకృష్ణ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి కొత్త అనిల్ కుమార్ సమన్వయంతో జరిగే ఈ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి, అతిథిగా తెరసం రాష్ట్ర అధ్యక్షు డు డాక్టర్ నాళేశ్వరం శంకరం హాజరవుతారని పేర్కొన్నారు. కవులు, రచయితలు హాజరై విజయ వంతం చేయాలని కోరారు.

ఆలయంలో చెట్లు నాటిన సంఘాల బాధ్యులు


చెట్లు నాటుతున్న కలర్ సత్తన్న, పలు సంఘాల బాధ్యులు

కరీంనగర్ కల్చరల్: సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, గిద్దెపెరుమాళ్ల దేవాలయ చైర్మన్ కలర్ సత్తన్న 57వ జన్మదిన వేడుకలను గురువారం కోతిరాంపూర్ గిద్దెపెరుమాళ్ల ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కాపు సంఘం నాయకులు ఆలయ ఆవరణలో చెట్లు నాటారు. అంతకు ముందు సత్తన్నతో కలిసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల బాధ్యులు ఉదారపు మారుతి, తోట మోహన్, ఉప్పు రవీందర్, జిఎస్ ఆనంద్, జివి రాంకిషన్‌రావు, పల్లె నారాయణ గౌడ్, కోదండ రాములు తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో దిట్ట.. సాయితేజ..

- రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ
- కరాటేలోనూ రాణింపు


సాయితేజను అభినందిస్తున్న మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు

కరీంనగర్ స్పోర్ట్స్: సినిమాల్లోని ఫైటింగ్‌ల ప్రేరణ.. తల్లి నిరంతర ప్రోత్సాహం.. ఎంచుకున్న క్రీడలో రాణించాలనే పట్టుదల.. సాహస కృత్యాలతో ప్రత్యేకత సాధించాలనే తపన.. అతనికి కిక్ బాక్సింగ్‌లో మంచి కీర్తిని తెచ్చిపెట్టుతున్నాయి. నిరంతర సాధనతోకిక్ బాక్సింగ్‌తో పాటు కరాటేలోనూ ప్రతిభ అతని సొంతం అయింది. పాఠశాల స్థాయిలో కిక్ బాక్సింగ్ కోచ్ సురభి వేణుగోపాల్ శిక్షణ, తల్లి ప్రోత్సాహంతో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుతున్నాడు జిల్లా కేంద్రానికి చెందిన డి సాయితేజ.

జిల్లా కేంద్రానికి చెందిన డి సాయితేజ గౌతమ్ మాడల్ పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యనభ్యసించాడు. అనంతరం శ్రీగాయత్రి, అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పూర్తి చేశాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని లండన్ మేనేజ్‌మెంట్ అకాడమీలో డిగ్రీచేస్తున్నాడు. చిన్నతనం నుంచే క్రీడల్లో ఆసక్తిని చూపుతున్న సాయితేజను తల్లి ప్రోత్సహిస్తూ వచ్చింది. స్వతహాగా కబడ్డీ క్రీడాకారిణి అయిన ఆమె సాయితేజను కిక్ బాక్సింగ్ కోచ్ సురభి వేణుగోపాల్ వద్ద శిక్షణకు చేర్పించింది. ఇక అప్పటి నుంచి అతడు కిక్ బాక్సింగ్‌లో ఎదురు లేని క్రీడాకారుడుగా ఎదిగాడు. ఫలితంగా పాఠశాల నుంచే రాష్ట్ర జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాడు. కిక్ బాక్సింగ్‌తో పాటు కరాటేలో తన ప్రతిభను చాటుతూ ముంబాయి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించాడు. చదువుతో పాటు క్రీడల్లోను రాణిస్తున్న సాయితేజ అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాలనే సంకల్పం నెరవేరాలని ఆశిద్దాం.

సాయితేజ క్రీడా ప్రతిభ..

- 2015లో వరంగల్‌లో జరిగిన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించాడు.
- 2015 గోవాలో జరిగిన అఖిల భారత ఓపెన్ కరాటే పోటీల్లో కాంస్య పతకం సాధించాడు.
- 2015లో ఢిల్లీలో జరిగిన జాతీయ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాడు.
- 2016లో ముంబాయిలో జరిగిన ఎఫ్ఎస్‌కెఎ జాతీయ షోటోకాన్ కరాటే పోటీల్లో పాల్గొని రెండు రజత పతకాలు సాధించాడు.
- 2017 కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొని ఒక బంగారు, ఒక కాంస్య పతకాన్ని సాధించాడు.


సాధించిన పతకాలు, ప్రశంస పత్రాలతో సాయితేజ

క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలి



- డి సాయితేజ

రాష్ట్రంలో క్రీడలను, క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన నిధులను అధిక మొత్తంలో అందించాలి. ఇతర రాష్ట్రాల మాదిరిగా మనరాష్ట్రంలోనూ పాఠశాల స్థాయి నుంచి నిర్బంధ వ్యాయామ విద్యను ప్రవేశ పెట్టాలి. సుశిక్షితులైన కోచ్‌లను నియమించాలి.


కేఎఫ్ఎస్ఏ జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో పతకం సాధించిన సాయితేజ

ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం


కళాశాలలను బంద్ చేయిస్తున్న ఏబీవీపీ నాయకులు

గణేశ్‌నగర్: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని జూనియర్, డిగ్రీ కళాశాలలు నిర్వహించిన బంద్‌ను విజయంతం అయింది. ఈసందర్భంగా జోనల్ ఇంచార్జి చిక్కుల కిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మొండి వైఖరితో వ్యహరిస్తుందన్నారు. నిన్న రాష్ట్ర శాఖ పిలుపు మేరకు విద్యార్థి సమస్యలపై కలెక్టరేట్ ముట్టడించామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఘంటా చక్రపాణిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వినయ్, మహేశ్, శ్రీనివాస్, అనురుద్, చరణ్, సాయిప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద ఎన్‌సీసీ ఆధ్వర్యంలో హరితహారం


మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ కెడెట్లు

కరీంనగర్ స్పోర్ట్స్: నగరంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం హరితహారంలో భాగంగా కళాశాల ఆవరణలో ఎన్‌సీసీ కెడెట్లు మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ హాజరయ్యారు. కళాశాల ఎన్‌సీసీ అధికారిణి లెఫ్టినెంట్ కె కిరణ్‌జ్యోతి, ఏవో బి శ్రావణ్‌కుమార్, ఏసీఓ బి సంపత్‌కుమార్, అధ్యాపకులు, ఎన్‌సీసీ కేడేట్లు పాల్గొన్నారు.

దళితుల మహాధర్నాను విజయవంతం చేయాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంజయ్య

సుభాష్‌నగర్: దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులకు వ్యతిరేకంగా తెలంగాణ మాలమహానాడు ఆధ్వర్యంలో 23న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే దళితుల మహాధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య, నగర అధ్యక్షుడు బొలుమల్ల సదానందం పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దళితులు, వెనుకబడిన తరగతుల వారిపై ఎన్నో దాడులు జరిగాయని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. మేడి రాజవీరు. దామెర సత్యం, దండి రవీందర్, చిగిరి సాగర్, కర్ర రమేశ్, నాయిని ప్రసాద్, గోదెర రవీందర్ పాల్గొన్నారు.


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాల మహానాడు నాయకులు

నర్సరీల్లో మొక్కలు సంరక్షించాలి

జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావు

హుజూరాబాద్ రూరల్: నర్సరీల్లో మొక్కలు సంరక్షించి హరితహారంలో భాగంగా మొక్కలను పంపిణీ చేయాలని జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని కొత్తపల్లి, పెద్దపాయ్యపల్లె, కందుగుల గ్రామాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను హరితహారంలో భాగంగా నాటేందుకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఫారెస్ట్ రేంజ్ అధికారి ముంతాజ్‌అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

హుజూరాబాద్: హుజూరాబాద్ బీఎస్ఎన్ఎల్ ఎక్ఛేంజ్‌లో పని చేసే ఎస్‌డీవోటీ భిక్షపతి బదిలీపై వరంగల్‌కు వెళ్తుండగా గురువారం కార్యాలయంలో బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ ఉద్యోగులు ఘనసన్మానం చేశారు. 14ఏళ్లుగా భిక్షపతి టీటీఏగా, జేఈగా, ఎస్‌డీవోటీగా పని చేసి పలువురి మన్ననలు పొందారని ఉద్యోగులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఉద్యోదులు రామస్వామి, మక్బూల్‌హుస్సేన్, రమేష్, ఇన్నయ్య, రాజయ్య, శ్యాం, ఆనందరావు, పోచయ్య, కనుకయ్య, నాగేశ్వర్‌రావు, హుస్సేన్, రత్నకుమారి, రాంబాయి, లీలావతి పాల్గొన్నారు.



భిక్షపతిని సన్మానిస్తున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

వీణవంక: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని గురువారం సీపీవో పద్మారాణి ఆకస్మీకంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆఫీసులోని టాయిలెట్లు సరిగా లేకపోవడంతో వాటిని వెంటనే సరి చేయాలని ఈవోపీఆర్‌డీకి సూచించారు.

వైభవంగా తీజ్ ఉత్సవాలు

సైదాపూర్: మండలంలోని పెర్కపల్లె గ్రామ పంచాయితీ పరిధిలోని నల్లేనితండాలో గురువారం గిరిజనులు తీజ్ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన పెళ్లి కాని యువతులు గోధుమ నారు బుట్టలను నెత్తిపై ఎత్తుకొని నాట్యం చేస్తూ వెళ్లారు. ఆ బుట్టలను ఊరు బయట చెరువు గట్టువద్ద పెట్టి వాటి చుట్టూ గిరిజన నాట్యం చేస్తూ పాటలు పాడారు. గిరిజన యువతులు అత్యంత ఉత్సాహంగా ఈ పండుగ జరుపుకుంటారు. అనంతరం ఆ గోధుమ నారు బుట్టలను పెళ్లి కాని యువతులు చెరువులో నిమజ్జనం చేస్తారు.



ఊరేగింపుగా వెళ్తున్న యువతులు

ఇద్దరి అరెస్టు

హుజూరాబాద్ రూరల్: మండలంలోని కందుగుల గ్రామంలో గత నెల 10వ తేదీన మంత్రాల నెపంతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో ఇద్దరిని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ వీవీ రమణామూర్తి తెలిపారు. చిగురుమామిడి మండలం కొండపూర్ గ్రామానికి చెందిన చిన్నబత్తుల కొంరయ్య, రాజమ్మలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

ప్రతి కార్యకర్తా సైనికుల్లా పని చేయాలి

జమ్మికుంట రూరల్: 2019లో జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు గూడూరి శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కోరపల్లి గ్రామంలోని వేంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, కనుకుల గణపతి, సంపత్‌రావు, వెంకట్‌రెడ్డి, దేవేందర్‌రావు, ఎంపీటీసీ భీంరావు పాల్గొన్నారు.

పోచంపాడ్‌కు తరలిన నేతలు

హుజూరాబాద్: శ్రీరాంసాగర్ పునరుజ్జీవ సభకు హుజూరాబాద్ డివిజన్ నుంచి టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం తరలివెళ్లారు. హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానిక టీఆర్ఎస్ నేతలు బస్సులో బయల్దేరి వెళ్లారు. అలాగే మండలంలోని పలు గ్రామల నుంచి కూడా బస్సుల్లో పోచంపాడు సభకు రైతులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. రెండు రోజుల క్రితమే మంత్రి ఈటల రాజేందర్ హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండలాల నుంచి సుమారు పదివేల మంది వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు.

● సైదాపూర్‌లో...

సైదాపూర్: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునర్జీవ పథకం మహాసభకు మండలం నుంచి టీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు భారీగా తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, జడ్పీటీసీ బిల్ల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మునిగంటి స్వామి, మార్కెట్ కమిటి డైరెక్టర్ పోలు ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షుడు కొండ గణేష్, నాయకులు రావుల శ్రీధర్‌రెడ్డి, చంద శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు తదితరులున్నారు.



హుజూరాబాద్‌లో పోచంపాడుకు తరలివెళ్తున్న నాయకులు..వీణవంకలో...

● ఇల్లందకుంటలో...

ఇల్లందుకంట: మండలంలోని టీఆర్ఎస్ నాయకులు పోచంపాడులో జరిగే సభకు భారీగా తరలివెళ్లారు. రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న ఈ సభకు రైతులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు.

● వీణవంకలో...

వీణవంక: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి నాయకులు పోచంపాడు సభకు భారీగా తరలివెళ్లారు. మండలంలోని 20గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల నుంచి 16బస్సులలో రైతులు, టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాజమౌళి, సింగిల్ విండో సాధవారెడ్డి, నాయకులు కాంతారెడ్డి, గౌతమ్‌రెడ్డి, అబ్దుల్ షేకీల్, శంకర్, మల్లయ్య, కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



సమీరా

హుజూరాబాద్ రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుచున్న ఎండీ సమీరా రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గురువారం తెలిపారు. సమీరా జిల్లా స్థాయిలో 800మీటర్ల రన్నింగ్‌లో జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో నిలిచింది. ఇందుకుగాను ఈ నెల 12,13తేదీల్లో హైద్రాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు పర్చాలి

ఇల్లందకుంట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని బేషరతుగా అమలు చేయాలని ఐక్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు దబ్బెట రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2004 నుంచి ఉద్యోగం చేరిన వారికి పెన్షన్ రద్దు విధానాన్ని అమలు పర్చడం జరిగిందని, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని యెడల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడుతామని ఆయన అన్నారు. అనంతరం తహసీల్దార్ కస్తూరోజు రమేష్‌కు వినతి పత్రం అందజేశారు.

రెవెన్యూ ఉద్యోగుల మాస పత్రిక ఆవిష్కరణ

హుజూరాబాద్ టౌన్: తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల మాస పత్రికను హుజూరాబాద్ ఆర్డీవో బోయపాటి చెన్నయ్య గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఈ మాస పత్రికలో రెవెన్యూ ఉద్యోగులకు కావాల్సిన సమగ్ర సమాచారం ఉందన్నారు. రెవెన్యూకు సంబంధించిన చట్టాలు, ఉద్యోగుల నియమ నిబంధనలు, సర్క్యూలర్‌లు, నూతన విషయాలు ఈ పత్రికలో సమాచారం లభిస్తుందన్నారు. ఫీల్డ్‌లో ఎదుర్కోనే కష్టాలు, అనుభవాలపై అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు వెంకట్‌రెడ్డి, బావుసింగ్, సంపత్, రాజేశ్వరి, రమేష్, సురేఖ పాల్గొన్నారు.

‘భూమి లేని ప్రతి దళిత కుటుంబానికి భూ పంపిణీ’



భూమిని పరిశీలిస్తున్న జేసీ బద్రి శ్రీనివాస్

ఇల్లందకుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి దళితులకు మూడెకరాల భూ పంపిణీ ప్రతి నిరుపేద దళిత కుటుంబానికి విడతల వారిగా అందజేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని సీతంపేట, వంతడుపుల గ్రామాలలో ప్రభుత్వానికి భూమిని అమ్మడానికి సిద్ధంగా ఉన్న ఇద్దరు రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నిరుపేదలైనటువంటి దళితులను గుర్తించి ఆగస్టు 15లోగా క్షేత్రస్థాయిలో భూమిని క్షుణ్ణంగా పరిశీలించి భూ పంపిణీ కార్యక్రమం చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదే విధంగా గ్రామాలలో రెవెన్యూ అధికారులు పహానీ సవరణ పకడ్బందిగా చేపట్టాలని, గ్రామాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, కుల పెద్దలు, పహానీ సవరణ కోసం రెవెన్యూ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో బోయపాటి చెన్నయ్య, తహసీల్దార్ కస్తూరోజు రమేష్, డిప్యూటీ తహసీల్దార్ శివశంకరవరప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఏఈవో రాజేందర్, ఆర్ఐ రాజమధుకర్, వీఆర్వోలు రాజయ్య, అభిలాష్, గ్రామ సర్పంచ్ ఇంజం పీరమ్మ, రాజిరెడ్డిల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

హుజూరాబాద్ టౌన్: నేషనల్ డి వార్మింగ్ డే ను పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు గురువారం అల్బెండాజోల్ మాత్రలను హుజూరాబాద్ నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ తాళ్లపెల్లి రజిత-శ్రీనివాస్, కమిషనర్ వెల్దండి సమ్మయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజమౌళి పంపిణీ చేశారు. 1-19సంవత్సరాల వయస్సు గల విద్యార్థులందరికి మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు రాజమౌళి తెలిపారు. 16640మంది చిన్నారులకు గాను 15746మంది చిన్నారులకు మాత్రలు పంపిణీ ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, చెల్పూర్ పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సుమన్‌కుమార్, హెచ్‌ఈవో శంకర్‌రెడ్డి, సీహెచ్‌వో సాజిత్, పీహెచ్ఎన్ సమాధానం తదితరులు పాల్గొన్నారు.

● సైదాపూర్‌లో...

సైదాపూర్: పిల్లల్లో నులి పురుగులు ఉండడం వల్ల వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయని ఎంపీపీ ముత్యాల ప్రియారెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని విద్యార్థులకు వైద్య సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ ముత్యాల ప్రియారెడ్డి, మండల వైద్యాధికారిణి సుష్మతో కలిసి విద్యార్థులకు మాత్రలు వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాదికారి సుస్మ, హెల్త్ అసిస్టెంట్ హైమావతి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



సైదాపూర్‌లో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఎంపీపీ ప్రియారెడ్డి

● వీణవంకలో...

వీణవంక: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజన అనంతరం అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సురేష్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దూరి రాజనర్సు, సూపర్‌వైజర్ సమ్మయ్య, ఏఎన్ఎం సద్గుణ, హెల్త్ అసిస్టెంట్ సురేందర్, ప్రసాద్, శ్రీనివాస్, వీరాచారి, శ్రీనివాస్, శాంత, కుమార్ పాల్గొన్నారు.




- రోడ్డుపైకి మురికినీరు
- చిన్న వర్షానికే రోడ్లు బురదమయం
- పట్టని ప్రజాప్రనిధులు, అధికారులు

హనుమాన్‌నగర్‌లో..

నడవడం కష్టమే





శిథిలావస్థకు చేరిన డ్రైనేజీలు, పేరుకుపోతున్న సిల్ట్

గణేశ్‌నగర్: నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే కాలనీల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయనుకుంటే దీనికితోడు మురికినీరు రోడ్లపైకి ప్రవహిస్తూ నడవడమే నరకంగా మారుతోంది. హనుమాన్‌నగర్‌లోని గుంతల రోడ్లు, మట్టి రోడ్లు ఇబ్బందులకు గురి చేస్తుంటే రోడ్లపైకి మురికినీరు ప్రవహించి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హనుమాన్‌నగర్‌లోని వసంతవ్యాలీ స్కూల్ వద్దగల మహాలక్ష్మి అపార్ట్‌మెంట్ వెనుకాల వీధిలో రోడ్లపైకి డ్రైనేజీ నిరు వచ్చి దుర్వాసన వెదజల్లుతోంది. డ్రైనేజీల్లో పెరుగుతున్న సిల్ట్ తీయకపోవడం వల్ల దోమలు, పందులకు ఆవాసంగా మారుతోంది. వీధిలైట్లు లేక రాత్రులు రోడ్లపైకి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలపై కార్పొరేటర్‌కు, మున్సిపల్ అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు అంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

● డ్రైనేజీలు కూలిపోతున్నాయి

- బత్తిని చంద్రయ్య, స్థానికుడు

హనుమాన్‌నగర్‌లో సంవత్సరాలు గడుస్తున్నా డ్రైనేజీ వ్యవస్థ మారడం లేదు. ఎక్కడ చూసినా మురికి, పెరిగిన సిల్ట్, కూలిపోయిన డ్రైనేజీలు కనిపిస్తున్నాయి. దీనివల్ల పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అధికారులు పారిశుధ్య సమస్యలను స్పందించాలి.

● చెప్పినా పట్టించుకోవట్లేదు..



- తాటిపాముల శ్రీనివాస్, స్థానికుడు

కాలనీలో రోడ్లపైకి మురికినీరు వస్తోంది. రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని అధికారులు చాలాసార్లు తెలియజేశాం. ఇప్పటివరకు స్పందించలేదు. వెంటనే సమస్యలు పరిష్కరించేదిశగా చర్యలు తీసుకోవాలి. కాలనీలో మట్టి రోడ్లకు మరమ్మతు చేపట్టాలి.

ఆసియా తాయ్ బాక్సింగ్‌లో సత్తాచాటిన జిల్లా క్రీడాకారులు



క్రీడాకారులను అభినందిస్తున్న మున్సిపల్ కమిషనర్

కరీంనగర్ స్పోర్ట్స్: తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారిలో 4, 5, 6 తేదీల్లో జరిగిన ఆసియా స్థాయి తాయ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ 2017 పోటీల్లో 8 దేశాలకు చెందిన 1800 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో కరీంనగర్ జిల్లా విద్యార్థులు రజత, కాంస్య పతకాలు సాధించి తమ సత్తా చాటారు. అండర్ 19 విభాగంలో కరీంనగర్ పట్టణానికి చెందిన బొడ్డు సాగర్ 58 కిలో రజత పతకం, అడిగొప్పుల సాంబశివ 53 కిలో కాంస్య పతకం గెలుచుకున్నారు. బుధవారం కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ శశాంక విజేతలను అభినందించారు. ఇక్కడ ఆయన మాట్లాడుతూ ఆసియా స్థాయిలోనే కాకకుండా మరింత పట్టుదలతో కృషి చేసి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఒలంపిక్ జిల్లా సెక్రటరీ జనార్ధన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ తమ్మల రమేశ్‌రెడ్డి, డాక్టర్ బంగారుస్వామి, డాక్టర్ రమణాచారి, జిల్లా తాయ్‌బాక్సింగ్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు అనుముల దయాకర్, ఒడ్నాల రాజు, జిల్లా సెక్రటరీ సిహెచ్ రాజేందర్, జాయింట్ సెక్రటరీ నాగరాజు విజేతలను అభినందించారు.

కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థికి కాంస్య పతకం



విద్యార్థినిని అభినందిస్తున్న నరేందర్ రెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్: పశ్చిబెంగాల్ రాజధాని కోలకత్తాలో జూలై 30న ఆలిండియా కషియా ట్యుటోరియల్ కరాటే ఫెడరేషన్ నిర్వహించిన మూడో అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2017 పోటీల్లో అల్ఫోర్స్ జెన్‌నెక్స్ పాఠశాలకు చెందిన ముమ్మాడి శ్రీలత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించింది. గురువారం పాఠశాలలో విద్యార్థినిని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించవచ్చన్నారు. కాంస్య పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజయం సాధించిన విద్యార్థికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో పన్ను వసూళ్లే కీలకం

● డీపీవో నారాయణరావు

రామడుగు: గ్రామాభివృద్ధిలో పన్నుల వసూళ్లే కీలకమని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు అన్నారు. మండలం లోని వెలిచాలలో పంచాయతీ కార్యదర్శులు, ఈవోపీఆర్‌డీలకు జిల్లాస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.

'కార్పొరేట్ కళాశాలలకు వత్తాసు పలుకుతున్న ఇంటర్‌బోర్డు'



కార్పొరేట్ కళాశాలల దిష్టి బొమ్మను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గణేశ్‌నగర్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్పొరేట్ కళాశాల నారాయణ కళాశాలలో శ్రావ్య మృతిపై నిరసిస్తూ ఆ కళాశాల దిష్టి బొమ్మను గురువారం తెలంగాణ చౌక్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ బోర్డు శ్రీచైతన్య, నారాయణ వంటి కళాశాలలకు వత్తాసు పలుకుతున్నాయన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలు అయిన నారాయణ, శ్రీచైతన్య కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్, జిల్లా కమిటీ సభ్యులు వంశీ, శ్రావణి, ఆమని, మౌనిక, నాయకులు విజేత, స్వర్ణ, పూజ, తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తియాత్రకు ప్రజలు తరలిరావాలి

● టీజేఏసీ రీజనల్ కో-ఆర్డినేటర్ జక్కోజు వెంకటేశ్వర్లు

టవర్‌సర్కిల్: టీజేఏసీ నాల్గో విడత అమరుల స్ఫూర్తియాత్రకు అన్నివర్గాల ప్రజలు తరలిరావాలని టీజేఏసీ రీజనల్ కో-ఆర్డినేటర్ జక్కోజు వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. గురువారం నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో స్ఫూర్తి యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాల్గో విడత స్ఫూర్తియాత్ర నిజామాబాద్ జిల్లా బస్వాపూర్‌లో శుక్రవారం ప్రారంభమై కామారెడ్డి, లింగంపేట, ఎల్లారెడ్డి మీదుగా బాన్సువాడకు చేరుకుం టుందని తెలిపారు. 12న బీర్కూర్ నుంచి ప్రారంభమై రుద్రూర్, బోధన్, నదీపేట, సారంగాపూర్ మీదుగా నిజామాబాద్ చేరుకుంటుందని అక్కడ బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు. కార్య క్రమంలో టీవీవీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి వెంక టయ్య, టీజేఏసీ జిల్లా కో-కన్వీనర్ బిజిగిరి నవీన్, నగర చైర్మన్ నరెడ్ల బాబయ్య, టీవీవీ నాయకులు నోముల సదాశివరెడ్డి, పద్మశాలి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్, రాజయ్య, సత్యనారాయణ, టి అంజయ్య, టి రాజమల్లు, టి భూంరావు, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీజేఏసీ నాయకులు

అథ్లెటిక్స్ పోటీలకు పారమిత విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కొత్తపల్లి: 4న జిల్లా క్రీడా అథ్లెటిక్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో పారమిత రెసిడెన్షియల్ విద్యార్థులు 13పతకాలతో ప్రభంజనం సృష్టించారు. బాలుర విభాగంలో 100, 200మీటర్ల పరుగు పందెంలో శ్రీకాంత్, 400మీటర్ల పరుగు పందెంలో రాంచందర్‌రెడ్డి, 2000 మీటర్ల పరుగు పందెంలో సాహిత్ రెడ్డి బంగారు పతకాలు సాధించారు. బాలికల విభాగంలో డిస్కస్ త్రోలో మంజుల రెడ్డి, సాత్విక రెడ్డి రజిత పతకాలు సాధించారు. 12,13వ తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో వారు ఆడనున్నారని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ప్రసాదరావు తెలిపారు. డైరెక్టర్‌లు ప్రసూన, వినోద్‌రావు, అనూకర్‌రావు, రశ్మిత, రాకేస్, ఎఓ గుప్తేశ్వర్, కో ఆర్డినేటర్ రభీంద్ర పాత్రో, అథ్లెటిక్ కోచ్ కన్నం నాయుడు, పీఈటీలు విజేతలను అభినందించారు.

వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ అర్బన్: దీన్ దయాల్ జాతీయ జీవనోపాధుల పథకం కింద పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో నగరంలోని పేద కుటుంబాలలోని నిరుద్యోగులకు వృత్తి నైపుణ్యత పెంపొందించుకొని ఉపాధి అవకాశాలు పొందేందుకు శిక్షణను అందించనున్నట్లు మెప్మా పీడీ పి పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల్లోపు వయస్సు గల యువతీ, యువకులు అర్హులని తెలిపారు. ఈ నెల 15 నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో మున్సిపల్ కార్యాలయంలో మెప్మా విభాగంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8197482147, 8074446199 లలో సంప్రదించాలని తెలిపారు.

పోచంపాడ్‌కు తరలిన టీఆర్ఎస్ నాయకులు

తిమ్మాపూర్: నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం ప్రారంభోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తరలి వెళ్లారు. ఉదయమే ప్రతి గ్రామం నుంచి బస్సులలో పోచంపాడ్‌కు తరలి వెళ్లారు.

మానకొండూర్: శ్రీరాంసాగర్ పునరుజ్జీవం కార్యక్రమంలో బాగంగా పోచంపాడ్ వద్ద గురువారం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేసే కార్యక్రమానికి మండలంలోని టీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. మండలంలోని గ్రామాలకు పంపించిన ఆర్టీసీ బస్సుల్లో టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

చిగురుమామిడి: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం శంకుస్థాపన సందర్భంగా నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు గురువారం మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. పోచంపాడ్‌కు వెళ్లినవారిలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


చిన్నములకనూర్‌లో వెళ్తున్న టీఆర్ఎస్ నాయకులు

గన్నేరువరం: పోచంపాడ్‌లో నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ సభకు మండలం నుంచి 2 వేల మంది గురువారం తరలి వెళ్లినట్లు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగాల మల్లారెడ్డి తెలిపారు. మండలంలోని 13 గ్రామాల నుంచి గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, రైతులు సభకు వెళ్లినట్లు తెలిపారు.


గన్నేరువరం నుంచి బస్సులో వెళ్తున్న మహిళలు

పోచంపాడ్ సభకు వెళ్లిన వారిలో జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఏఎంసీ చైర్మన్ దేవ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు న్యాత సుధాకర్, నాయకులు విక్రంరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాలు, మహిళా సంఘాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల నిరసన


తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

శంకరపట్నం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి రాజిరెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం ప్రభుత్వ రంగంలో సేవలందించిన ఉద్యోగికి పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అనంతరం డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం అనేక ఉద్యమాలు చేపట్టినీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తొమ్మిది ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి సీపీఎస్ రద్దు కోసం పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో డీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు మల్లేశం, ప్రధాన కార్యదర్శి దశవర్దచారి, కార్యదర్శి అరుణ్‌కుమార్, మండల బాధ్యులు రాజు, సరస్వతి, రామన్న, సారంగపాణి, రామస్వామి, సైదాపూర్ మండల డీటీఎఫ్ అధ్యక్షుడు చిరంజీవి, సురేష్, పర్శరాములు, రాములు, రవీందర్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

చిగురుమామిడి: మండలంలోని లంబాడిపల్లి గ్రామానికి చెందిన కాటం రాజిరెడ్డి అనే నిరుపేద గురువారం మృతి చెందాడు. దీంతో గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంత్యక్రియల కోసం 3వేల రూపాయలను మృతుడి కుమారునికి అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, కార్యదర్శి నాగెళ్లి లక్ష్మారెడ్డిలు , శామకూర మోహన్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, మల్లారెడ్డి,కనుకారెడ్డి,శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

శంకరపట్నం: కేశవపట్నం హైవేపై ఎస్సై ఎల్ శ్రీను గురువారం వాహనాలను తనిఖీ నిర్వహించారు. పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

మానకొండూర్: మండలంలోని వెల్ది, మానకొండూర్ పాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాలలోపు పిల్లలకు సగం, రెండు నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు ఒక మాత్ర చొప్పున పంపిణీ చేశారు. గురువారం పాఠశాలకు రాని విద్యార్థులకు ఈ నెల 23న మాత్రలు పంపిణీ చేస్తామని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిషాత్, సతీష్, సూపర్‌వైజర్లు, ఏఎన్ ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో..

తిమ్మాపూర్: విద్యార్థినీ, విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్ పంపిణీ చేశారు. మండలంలోని మోడల్ స్కూల్‌లో ఈ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ గురువారం ఈ మాత్రలు వేసుకోనివారికి ఈ నెల 23న మళ్లీ వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సుధాకరాచారి, డాక్టర్లు నరేందర్, శ్రీకాంత్, సూపర్‌వైజర్లు సంపత్‌రెడ్డి, జీవన్‌రావు, ఏఎన్ఎంలు కవిత, సునీత, వైస్ ప్రిన్సిపాల్ ఆదిత్య, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరపట్నంలో..

శంకరపట్నం: కేశవపట్నం మోడల్ స్కూల్‌లో గురువారం ఎంపీపీ విజయ నులి పురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, సర్పంచ్ మోత్కురి రమాదేవి, ప్రిన్సిపాల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


తిమ్మాపూర్‌లో మాత్రలు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

గన్నేరువరంలో..

గన్నేరువరం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ సెంటర్లలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశామని వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్లు సంపత్‌రెడ్డి తెలిపారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో 3,748 మంది పిల్లలకు గాను 2,462 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. ఈ రోజు మాత్రలు వేసుకొని వారికి తిరిగి ఆగస్టు 23న వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్‌వైజర్లు సంపత్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

భూ సమస్యలపై ఆర్డీవో విచారణ

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్ గ్రామంలో హుజూరాబాద్ ఆర్డీవో చెన్నయ్య గురువారం భూ సమస్యలపై విచారణ జరిపారు. భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. భూ విస్తీర్ణానికి సంబంధించిన వివరాలు సేకరించారు. భూ సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అందుబాటులో ఉండి సేవ చేయాలన్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ రాజేశ్వరి, రైతులు ఉన్నారు.

'అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలి'


తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

తిమ్మాపూర్: సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ జగత్‌సింగ్‌కు వినతి పత్రం సమర్పించారు. అధికారంలోకి రాకముందు తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మాట మార్చాడని, ఇప్పటికైనా సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కేతిరెడ్డి అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు మడుపు శ్రీనివాస్‌రెడ్డి, వైద్యుల వెంకట్‌రెడ్డి, అలుమల్ల రాజిరెడ్డి, దుర్శెట్టి రమేశ్, ఎడ్ల సంపత్‌రెడ్డి, కేతిరెడ్డి సంపత్‌రెడ్డి, ఎర్రోజు లక్ష్మన్, హరికృష్ణగౌడ్, మోహన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి'

శంకరపట్నం: రాజకీయంగా సమాజంలో ఎదగాలని ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తాటిపెల్లి రాజన్న, ప్రధాన కార్యదర్శి సదానందంలు పిలుపునిచ్చారు. గురువారం కేశవపట్నం బాబన్న రైస్‌మిల్లు ఆవరణలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వైశ్యుల్లో ఉన్న నిరుపేదలను ఆదుకోవాలని కోరారు. ఆర్యవైశ్య సంఘానికి వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు తనుకు ప్రభాకర్, తనుకు పట్టాభిరాములు, తనుకు ఓంకారం, పాలడుగుల బాపన్న, పాలెంకి మనోహర్‌లతో పాటు పలు గ్రామాల వ్యాపారవేత్తలు ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఓంకారం


అధ్యక్షకార్యదర్శులు ఓంకారం, బాబన్న

శంకరపట్నం: మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడిగా తనుకు పట్టాభిరాములు, అధ్యక్షుడిగా తనుకు ఓంకారం, ఆర్గనైజర్ సెక్రెటరీలుగా తనుకు ప్రభాకర్, ఆర్ సతీష్ కుమార్, మర్యాల చంద్రగుప్తా, మహేశ్, భూపతి ప్రసాద్, సోమేశ్వర్, ఉపాధ్యక్షులుగా తిరుపతయ్య, శ్రీనివాస్, రవీందర్, రావి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా పాలడుగుల బాబన్న, సహాయ కార్యదర్శులుగా మర్యాల శ్రీనివాస్, వీరేశం, తనుకు సురేష్(కొత్తగట్టు), కొండయ్య, రవీందర్, కోశాధికారిగా శివకుమార్, సలహాదారుగా మర్యాల తిరుపతయ్య, కృష్ణమూర్తి, కొండయ్య, తనుకు తిరుపతయ్యతో పాటు తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

'డిమాండ్లు పరిష్కరించాలి'

తిమ్మాపూర్: మండలంలోని అల్గునూర్ శివారులోని శబరి ట్రాన్స్‌పోర్టులో పనిచేసి అదే సంస్థకు చెందిన లారీ ఢీకొని మృతి చెందిన బాధితుడి కుటుంబానికి యాజమాన్యం ఒప్పుకున్న డిమాండ్లను నెరవేర్చాలంటూ డ్రైవర్లు ట్రాన్స్‌పోర్టు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. గత సోమవారం మృతి చెందిన శబరి ట్రాన్స్‌పోర్టులో పని చేస్తూ యాక్సిడెంట్‌లో చనిపోయిన అసన్ మహమ్మద్ కుటుంబ డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించలేదు. ఈ విషయమై అడిగిన లారీ డ్రైవర్లను విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరిస్తున్నారన్నారు. దీనికి నిరసనగా మృతుడు అసన్ మహమ్మద్ కుటుంబాన్ని ఆదుకోవాలని, వారి డిమాండ్లను పరిష్కరించాలని కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో తరగతుల బహిష్కరణ


తరగతులు బహిష్కరించి బయటకు వస్తున్న విద్యార్థులు

చిగురుమామిడి: విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్సుమెంట్ పెండింగ్‌లో ఉన్నవాటిని విడుదల చేయాలని శాంతి యుతంగా రంగారెడ్డి జిల్లాలో కలెక్టరేట్ ముట్టడికి వెళ్లిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వజూనియర్, మోడల్ కళాశాలల విద్యార్థులు గురువారం తరగతులను బహిష్కరించారు. బేషరతుగా విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేసి ఫీజు రీయింబర్సుమెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ శ్రీకాంత్‌గౌడ్, శేఖర్, పైడిపల్లి అజయ్, వెంకటేష్, అంజి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గుట్కా విక్రయదారులు

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి, చిగురుమామిడి గ్రామాల్లో గుట్కాలను విక్రయిస్తున్న యాంసాని బాస్కర్, కిరణ్, రాగి శ్రీనివాస్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకెళ్లినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం రాత్రి కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం ఎస్సై ఎర్రల కిరణ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు తెలిసింది.

రక్తహీనతకు గురి కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్

సుభాష్‌నగర్: పిల్లలందరు నులి పురుగుల నివారణ మాత్రలను తప్పకుండా వేసుకుని నులి పురుగులను నివారించుకోవడంతో పాటు రక్తహీనతకు గురి కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జాయింట్ కలెక్టర్ బి శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లాలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని (నేషనల్ డీవార్మింగ్ డే)ను నగరంలోని మంకమ్మతోటలో గల కరీంనగర్ అర్బన్ దన్గర్‌వాడీ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ (నులి పురుగు నివారణ) మాత్రల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి 10, ఆగస్టు 10 ప్రతి సంవత్సరం రెండు సార్లు ఈ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాకర్ ఎ రాజేశం మాట్లాడుతూ సానిటరీ లాట్రిన్లను నిర్మించుకునేలా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఒకేసారి దేశమంతటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తిని విజయవంతంగా అరికట్టవచ్చనని పేర్కొన్నారు. ఇన్‌చార్జి డెమో పి దుర్గారావు మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కాలేజిలు పిల్లలు, విద్యార్థులందరు 1-19 సంవత్సరాల వరకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలన్నారు. ఈ రోజు హాజరు కాని విద్యార్థులకు 23న తప్పక ఇవ్వాలి. ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ముఖ్య ఉద్ధేశ్యం పిల్లలలో నులి పురుగులను నిర్మూలించడం, దీని ద్వారా పిల్లలో రక్తహీనతను, పోషకలోపంను నివారించవచ్చని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని. ఏకాగ్రత, నేర్చుకోగల శక్తి సామర్థ్యాలు పెంపొందింపబడతాయని పేర్కొన్నారు. జిల్లాలోని పిల్లలు, విద్యార్థులందరు 1-19 సంవత్సరాల వరకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొనుటకు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె కో ఆర్డినేటర్ డాక్టర్ పవన్, డిప్యూటీ డెమో డాక్టర్ ఎ పుష్ప, ఎన్‌డీడీ కో ఆర్డినేటర్ డాక్టర్ హరికిషన్, మండల ఎడ్యుకేషన్ చుక్కారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ధర్నా

సుభాష్‌నగర్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి వేల్పుల వీరన్న మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపర్చిన రిజర్వేషన్లు దళితులందరికి అందడం లేదన్నారు. నాటి ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి హయాంలో బీఎస్ లోకూర్ కమిషన్ ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ హయాంలోని యూపీఏ ప్రభుత్వం జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించిందని పేర్కొన్నారు. ఆ కమిషనర్ దళితుల్లోని అన్ని ఉపకులాలకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని, దళితుల మధ్య పెరుగుతున్న అసమానతలు తొలగించడానికి ఎస్సీ వర్గీకరణ అవసరమని స్పష్టం చేసినట్లు తెలిపారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించిన బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనప్పటికి పార్లమెంట్‌లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోవడం, దానికిముందు కేబినేట్‌లో నోట్ కూడా తయారు చేయకపోవడం, ఈ అంశం కేంద్ర కేబినేట్ ముందుకు రాకపోవడడమే కాకుండా అధికారికంగా అఖిలపక్షాలతో సంప్రదింపులు చేయకపోవడంతో ఉపకులాల్లో ఆవేదన, అసహనం రోజు రోజుకూ పెరుగుతూ వస్తోందన్నారు. జీఎస్టీలాంటి కీలకమైన బిల్లును రాజ్యాంగ సవరణ చేసి తీసుకువచ్చారని, బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కోసం రాజ్యాంగ సవరణకు ఆమోదం సాధించినట్లు తెలిపారు. వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రధాని వద్దకు ముఖ్యమంత్రి కేసీఆర్ రెండుసార్లు వెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని సామాజిక న్యాయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని బీజేపీ ప్రభుత్వం సంపూర్ణంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఎంఆర్‌పీఎస్ నాయకులు గోష్కి శంకర్, ఆడెపు నర్సయ్య, గోష్కి అజయ్, గసికంటి కుమార్, మాతంగి రమేశ్, కాశిపాక రమేశ్ పాల్గొన్నారు.

రేపు పీఆర్‌టీయూ సర్వసభ్యసమావేశం

టవర్‌సర్కిల్: నగరంలోని శ్రీదేవి గార్డెన్, ఆర్టీసీ వర్క్‌షాప్ దగ్గర జగిత్యాల రోడ్‌లో శనివారం ఉదయం 10 గంటలకు పీఆర్‌టీయూ జిల్లా సర్వసభ్య సమావేశంను నిర్వహిస్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షుడు జాలీ మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు పి నరోత్తం రెడ్డి, ప్రధానకార్యదర్శి జి చెన్నకేశవరెడ్డి, శాసనమండలి సభ్యులు పి రవీందర్, ఏఐటీఓ చైర్మన్ బి మోహన్ రెడ్డిలు హజరవుతున్నారని పేర్నొన్నారు. కావున రాష్ట్ర, జిల్లా బాద్యులు, మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కార్యవర్గసభ్యులు, సీనియర్ కార్యకర్తలు సకాలంలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

దూకుడుకు ముకుతాడు..

కరీంనగర్ క్రైం: మైనర్లు, యువత దూకుడుకు కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ముకుతాడు వేస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్, సరైన ధ్రువపత్రాలు లేకుండా, అతి వేగం, ట్రిబుల్ రైడింగ్‌తో వెళుతున్న వారిపై కేసులు, జరిమానాలతో కొరడా ఝుళిపిస్తున్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. మరో వైపు పగలు, రాత్రి సమయాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలతో పోలీసులు మందుబాబులకు జైలు శిక్షలు వేయిస్తూ మద్యం తాగి వాహనాలు నడిపే వారిలో గుబులు పుట్టిస్తున్నారు. సుమారు 15 నుంచి 20 ఏళ్లల్లోపు యువకులు ఎక్కువగా రాష్ డ్రై వింగ్ చేస్తున్నారు. ఇటీవల పోలీసుల తనిఖీల్లో పలువురు మైనర్లు రాష్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడగా వారి కుటుంబ సభ్యులను ఠాణాకు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. గడిచిన ఏడునెలల్లో కరీంనగర్‌లో ట్రాఫిక్ పోలీసులు ఎనిమిది వేల మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి 42 లక్షల 94 వేల 150 రూపాయలు జరిమానా విధించారు. ఇందులో 168 మందికి ఒక రోజు నుంచి 15 రోజుల వరకు జైలు శిక్షను విధించారు. అతి వేగంగా వాహనం నడపడం, ట్రిబుల్ రైడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, లైసెన్స్, ఇతర ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన మైనర్‌లపైనే మోటార్ వాహన (ఎంవీ)చట్టం కింద అత్యధికంగా 7,572 కేసులు నమోదు చేశారు. డ్రంకెన్ డ్రైవ్ కింద 1,242 కేసులు నమోదు చేశారు.

● తగ్గిన డ్రంకెన్ డ్రైవ్ కేసులు..

కరీంనగర్ పోలీసులు క్రమం తప్పకుండా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండడంతో వాహనదారులు జాగ్రత్తపడుతున్నారు. గతంలో మోటార్ వాహన చట్టం కింద నమోదైన కేసులతో సమానంగా డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యేవి. కానీ పోలీసులు జరిమానాతో సరిపెట్టకుండా కౌన్సెలింగ్, జైలు శిక్షలు వేయిస్తుండడంతో వాహనదారులు పోలీసులకు చిక్కకుండా ఇతరమార్గాలను ఎంచుకుంటున్నారు.

● ఎల్‌ఎండీ కట్టపై బైక్‌రేస్‌లు...

కరీంనగర్ లోయర్ మానేరు జలాశయం కట్టపై ఇటీవల కొత్తగా తారు రోడ్డును వేశారు. దీంతో కొందరు యువకులు రాత్రి సమయంలో ఇక్కడకు బైక్‌లతో చేరుకుని రేస్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

ఈ పోటీలలో ఇటీవల ఒకరిద్దరు గాయపడినట్లు కూడా సమాచారం ఉన్నది. నగరశివారులోని రాజీవ్‌రహదారి, మానేరు బైపాస్ రోడ్డులలో గతంలో బైక్ రేస్‌లు నిర్వహించేవారు. పోలీసుల తనిఖీలు ఎక్కువ కావడంతో అక్కడ కొత్తగా మానేరు జలాశయం కట్టపైన నిర్వహిస్తున్నట్లు సమాచారం.

● బ్రీత్‌ఎనలైజర్ పరీక్షలు....

బ్రీత్ ఎనలైజర్ ద్వారా మద్యం వాహనం నడుపుతున్న వ్యక్తి ఏ మోతాదులో సేవించారనేది పోలీసులు పరిశీలిస్తారు. బ్లడ్ ఆల్కాహాల్ కంటెంట్ (బీఏసీ) 30 మిల్లీ గ్రాములు/100 మిల్లీలీటర్లు వరకు అనుమతి ఉంటుంది. ఈ పరిమాణానికి మించితే శిక్ష విధిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో 100 నుంచి 200, 400 మిల్లీగ్రాముల వరకు నమోదవుతుండడం గమనార్హం. మోతాదుకు మించి మద్యం సేవించినట్లు నిర్ధారణ కాగానే అతని వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని పూర్తి వివరాలు సేకరించి ఇంటికి పంపిస్తారు. మరుసటి రోజున కుటుంబ సభ్యులతో ఠాణాకు రావాల్సిందిగా ఫోన్‌లో సమాచారం అందిస్తారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వాహనదారుడితో పాటు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు. అనంతరం కోర్టులో హాజరు పరుస్తారు. బ్రీత్‌ఎనలైజర్‌లో నమోదైన మద్యం మోతాదునుబట్టి జరిమానా లేక ఒక రోజు నుంచి 15 రోజుల వరకు జైలు శిక్ష విదిస్తారు.

● జరిమానా చెల్లిస్తాం... కౌన్సెలింగ్ వద్దు

మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన సందర్భాల్లో కొందరు యువకులు ఎంత జరిమానా అయినా చెల్లిస్తాను... కానీ కుటుంబ సభ్యులు తెలపకండి... అంటూ పోలీసులను ప్రాధేయపడుతున్నారు. ఇటువంటి ఘటనలు తరచుగా పోలీసులకు ఎదురవుతున్నాయి. ఇలా పోలీసులను వేడుకుంటున్నవారిలో ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు ఎక్కువగా ఉండడం విశేషం. కుటుంబ సభ్యుల దృష్టిలో జంటిల్‌మెన్‌గా ఉంటూ మద్యం తాగి పోలీసులకు పట్టుబడినట్లు తెలిస్తే చులకన అవుతామనే ఉద్దేశంతో వాహనదారులు కౌన్సెలింగ్ అంటే భయపడుతున్నారు.

● నెలవారీగా కేసులు, జరిమానాలు...

నెల	ఎంవీయాక్ట్ కేసులు	జరిమానాలు	నెల	డ్రంకెన్‌డ్రైవ్ కేసులు	జరిమానాలు
జనవరి	572	1,46,300	జనవరి	286	4,67,100
ఫిబ్రవరి	1015	2,66,100	ఫిబ్రవరి	142	4,06,700
మార్చి	555	1,55,800	మార్చి	186	2,23,250
ఏప్రిల్	600	1,72,400	ఏప్రిల్	149	2,56,100
మే	1452	4,35,200	మే	177	2,40,500
జూన్	933	2,69,050	జూన్	146	3,04,650
జూలై	1825	4,25,900	జూలై	121	2,52,500
ఆగస్టు (9వ తేదీ వరకు)	620	1,71,200	ఆగస్టు (9వ తేదీ వరకు)	35	1,01,400
మొత్తం	7572	20,41,950	మొత్తం	1,242	22,52,200

బిగ్ బాస్కెట్ కంపెనీలో ఉద్యోగాలకు నేడు ఇంటర్వ్యూలు

టవర్‌సర్కిల్: జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువకులకు బిగ్ బాస్కెట్ కంపెనీలో హైదరాబాద్‌లో ఉద్యోగావకాశాలు కలవని, శుక్రవారం ఉదయం 10 గంటలకు స్వశక్తి కళాశాలోని ఈజీఎంఎం కార్యాలయంలో ఇంటర్వ్యూలు కలవని డీఆర్‌డీవో ఎ వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసై, 19-35 సంవత్సరాల్లోపు వయస్సు గల యువకులు అర్హులని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తిగల యువకులు అంబేద్కర్ స్టేడియం పక్కన గల స్వశక్తి కళాశాలలోని ఈజీఎంఎం కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ అర్బన్ : తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే ఉచిత శిక్షణ కోసం అర్హులైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బీసీ నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆఫీస్ స్కిల్స్(సెల్లింగ్ స్కిల్స్, రిటైల్ సేల్స్, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్), టెక్నికల్ స్కిల్స్(ఎలక్ట్రికల్, హోమల్ అప్లియన్స్ రిపేర్, పంప్స్, మోటార్ రిపేర్, రిఫ్రిజిరేషన్స్, ఏసీ రిపేర్, సెంట్రల్ ఎయిర్ కండిషనింగ్, పెయింట్ అప్లికేషన్ టెక్నిక్స్, రిటైల్ కేఫ్ ఆపరేషన్స్, ట్రాక్టర్ మెకానిక్, ల్యాబ్ అసిస్టెంట్, టూ, త్రీ వీలర్ సర్వీస్ టెక్నిషియన్, సీసీటీవీ, ఫైర్, బర్గ్లర్ అలారం, ఆక్సిస్ కంట్రోల్, గురుకుల టీచర్స్ మెయిన్స్(భాష పండితుల) పెడగాలోజీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీలోపు కరీంనగర్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. వివరాలకు 0878-2268686 సంప్రదించాలని కోరారు.

జోరుగా ఇసుక దందా..



అలంకార ప్రాయంగా అల్గునూర్ చెక్‌పోస్టు

తిమ్మాపూర్: ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, దొరికిన వాహనంపై కేసులు నమోదు చేసి భారీగా జరిమానాలు విధించినా ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదు. రవాణా శాఖ అధికారులు ఉమ్మడి జిల్లాలో 5 రోజుల్లో దాదాపు 30కి పైగా ఇసుక లారీలను పట్టుకున్నారు. ఒక్క రోజులోనే 16 లారీలు పట్టుబడ్డాయంటే ప్రతి రోజు ఎన్ని లారీలు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారో అర్థమవుతుంది. రాత్రి వేళాలో రవాణా అధికారులు తనిఖీలు చేస్తున్నారన్న సమాచారం అందితే లారీలను రాజీవ్ రహదారి పక్కన నిలిపి డ్రైవర్లు వెళ్లిపోతున్నారు. లారీల యజమానులు కార్లలో వెళ్లి అధికారులు తనిఖీలు చేసే ప్రాంతంలో చక్కర్లు కొడుతుంటారు. అధికారులు తనిఖీలు పూర్తి చేసుకొని అక్కడి నుంచి వెళ్లగానే డ్రైవర్లకు సమాచారం ఇచ్చి లారీలను అక్కడి నుంచి హైదరాబాద్ వైపు తరలిస్తారు.

● అలంకర ప్రాయంగా చెక్‌పోస్టు...

తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్ వద్ద ఉన్న చెక్‌పోస్టు అలంకార ప్రాయంగా మారింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్, వరంగల్‌కు వెళ్లే దారిలో అల్గునూర్ కూడలి వద్ద గతంలో ప్రతి లారీని తనిఖీ చేసేవారు. సరైన పత్రాలు లేకున్నా, ఇసుకను అక్రమంగా తరలించినా అక్కడే పట్టుకొని పోలీస్‌స్టేషన్, మైనింగ్, రవాణా శాఖ కార్యాలయాలకు తరలించి వాటిపై చర్యలు తీసుకునేవారు. ప్రస్తుతం ఆ చెక్‌పోస్టు వద్ద ఎటువంటి తనిఖీలు చేపట్టక పోవడం వల్ల రాత్రి, పగలు తేడా లే కుండా ఇసుక రవాణా జరుగుతోంది

● ప్రత్యేక బృందాలు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీల్‌శర్మ ఆదేశాలతో ఎనిమది మంది అధికారులతో కూడిన ప్రత్యేక బృందం ఐదు రోజులుగా తనిఖీలు చేపడుతోంది. వీరికి ఉమ్మడి జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడ్‌తో వెళ్లే లారీలు, తనిఖీ చేసి సీజ్ చేసి అధికారం ఉంది. రెండు రోజుల్లో ఆరుగురితోకూడా మరో బృందాన్ని ఉమ్మడి జిల్లాలో తనిఖీల కోసం ప్రభుత్వం నియమించనుందని తెలిసింది.

● దురుసుగా ప్రవర్తిస్తే కేసులే...

- వినోద్‌కుమార్, రవాణ శాఖ అధికారి



ఇసుకను అక్రమంగా తరలించడం, ఓవర్ లోడ్‌తో వెళ్లే వాహనాలు తనిఖీ చేసినప్పుడు సీజ్ చేసి కార్యాలయానికి తరలించేటప్పుడు వాహనాలను అడ్డం పెట్ట డం, దురుసుగా మాట్లాడటం చేసే వారికి క్రిమినల్ కేసులు నమోదు చేయమని ఉత్తర్వులు వచ్చాయి. అధికారులపై దురుసుగా ప్రవర్తించే వారి ఫోటోలు, వీడియాలు తీసి వారిపై చట్ట రీత్యా తగు చర్యలు తీసు కుంటాం. దీనిపై కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎప్పటికప్పుడు సమాచారం అడిగి తెలుసుకుంటున్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో రైతు, సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో కూలీ..

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో విద్యుదాఘాతానికి గురై గురువారం ఇద్దరు మృత్యువాత పడ్డారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో ఒక రైతు.. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఒకరు మృతి చెందారు.

మెట్‌పల్లి టౌన్: మండలంలోని చింతలపేట గ్రామంలో గురువారం విద్యుదాఘాతంతో మద్దెల అనిల్ (35) అను రైతు మృతి చెందాడు. గ్రామ శివారులోని వ్యవసాయ స్థలానికి ఎప్పటిమాదిరిగానే పనులకు వెళ్లిన అనిల్ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. అనూహ్యంగా అనిల్ విద్యుదాఘాతానికి గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అనిల్‌కు భా ర్య వనిత, ఇరువురు కుమార్తెలున్నారు. మృతుడు అనిల్ కుటుంబానికి ప్రభుత్వం రూ. అయిదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని టీపీసీసీ ఓబీసీ సెల్ కన్వీనర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్, నాయకు లు బొత్కూరి రాజేందర్‌లు డిమాండ్ చేస్తున్నారు.

ఎల్లారెడ్డిపేటలో ఒకరు..

ఎల్లారెడ్డిపేట : విద్యుదాఘాతంతో ఓ నిండు ప్రాణం బలైంది. ఇంటి భవనానికి కొద్దిదూరంలోనే విద్యుత్ మెయిన్‌వైర్లు ఉండడంతో రాచర్లబొప్పాపూర్ గ్రామానికి చెందిన షేక్ నజీర్ (38) అనే దినసరి కూలీ



మృతి చెందిన అనిల్... ఎల్లారెడ్డిపేటలో మృతి చెందిన నజీర్

గురువారం మృత్యువాత పడ్డాడు. బాధితుల కథనం ప్రకారం బొప్పాపూర్ గ్రామంలోని ఓ కాలనీలో 33/11 కేవీ మెయిన్ వైర్లు నజీర్ ఇంటిముందు ఉన్నాయి. ఆయన భవనంపై ఓ చిన్నపాటి పందిరి వేస్తుండగా మెయిన్‌వైర్లు తగిలి విద్యుతాఘాతానికి గురై మృతిచెందాడు. విద్యుత్ మెయిన్‌వైర్లు ప్రాణాంతకంగా ఉన్నాయని వీటిని కొంత దూరంలోకి మార్చాలని కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. దీనిని మార్చడం కోసం సుమారు రూ. 25వేల వరకు కాలనీ వాసులు పోగు చేశారు. కొద్దిదూరం మాత్రమే వీటిని తీశారు. ఉదయాన్నే నజీర్ భవనం ఎక్కి పందిరికోసం పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి షాక్ కొట్టి మృతి చెందాడు. మృతుడికి భార్య ఖలీలా, కూతురు, కొడుకు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు. పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

పేలుడు పదార్థాల పట్టివేత

● ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



నిందితులతో పోలీసులు

వెల్గటూర్: అక్రమంగా పేలుడు పదార్థాలు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్ రావు తెలిపారు. గురువారం ఎండపెల్లి స్టేజీ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఓర్సు కృష్ణ, గోగుల అనిల్‌లు ట్రాక్టర్‌లో 30 జిలెటిన్ స్టిక్స్, 30 ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు తరలిస్తూ పట్టుబడ్డారు. వాటిని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వివాహిత ఆత్మహత్య

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్‌లో బత్తిని సుప్రియ అలియాస్ ప్రతిభ(28) అను వివాహిత ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ సతీశ్ తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

డ్రోన్‌ల వినియోగంపై నిషేధాజ్ఞలు

కరీంనగర్ క్రైం : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల వినియోగాన్ని నిషేధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు సెప్టెంబర్ 8వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘీకశక్తులు వీటిని వినియోగించే అవకాశాలున్నందున సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేధించామన్నారు. ఎవరైనా వినియోగిస్తే పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188 ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

మానకొండూర్ : మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కరీంనగర్‌కు చెందిన రియాజ్ జాఫర్ (65) అనే వృద్ధుడు మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని ముఖరంపురకు చెందిన రియాజ్ జాఫర్ (65), మీర్ మదర్ హుస్సేన్(45)లు ఏపీ15 బీఎల్ 7272 నెంబర్ గల కారులో వ్యక్తిగత పనులపై వరంగల్‌కు వెళ్లారు. పని ముగించుకుని కరీంనగర్‌కు తిరిగి వస్తుండగా, టీఎస్ 03 టీఎల్ 8001 నెంబర్ గల కారు కరీంనగర్ నుంచి వరంగల్ కు వెళ్తూ మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామ శివారులో వరంగల్-రాయపట్నం ప్రధాన రహదారిపై జాఫర్ కారు ను వేగంగా ఢీకొంది. అదే వేగంతో కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తున్న ఏపీ 36 పీ 7494 నెంబర్ గల కారును కూడా ఢీకొంది. ఈ ప్రమాదంలో కరీంనగర్‌కు చెందిన రియాజ్ జాఫర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే కారులో ప్రయాణిస్తున్న మీర్ మదర్ హుస్సేన్ అనే వ్యక్తితో పాటు వరంగల్‌కు చెందిన షాహిద్, నాగరాజ్‌లకు తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్‌ఐ ఇంద్ర సేనారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ప్రమాదంలో మృతుడి కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.



రియాజ్ జాఫర్ మృతదేహం

నేరెళ్ల ఘటనపై తొలి వేటు..

● సీసీఎస్ ఎస్‌ఐ రవీందర్ సస్పెన్షన్ ● మరికొందరు పోలీసులపై చర్యలు

సిరిసిల్ల : జాతీయ స్థాయిలో చర్చ నీయాంశంగా నేరెళ్ల ఘటనలో పోలీసులపై చర్యలు మొదలయ్యాయి. గురువారం రాత్రి డీఐజీ రవివర్మ విచారణ మే రకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని క్రైం కం ట్రోల్ స్క్వాడ్ (సీసీఎస్) ఎస్‌ఐ రవీందర్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ ఐజీ నాగిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.. మరి కొందరు పోలీసులపై చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. పలువురికి మెమోలు కూడా జారీ చేసినట్లు సమాచారం. డీఐజీ రవివర్మ విచారణ జరిపి 24 గంటలు గడవకముందే పోలీ సులపై చర్యలు మొదలు కావడం చర్చనీయాంశంగా మారింది. ఈనెల 8న పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే.తారకా రామారావు నేరెళ్ల సంఘటనలో అరెస్టయి షరతుల బెయిల్‌పై వేములవాడలో ఉంటున్న వారిని పరామర్శించి విషయా లను తెలుసుకున్నాడు. ఇలాంటి ఘటన జరగాలని ఎవరూ కోరుకోరని బాధితులకు అండగా ఉంటామని చెప్తూ డీఐజీ నివేదిక రాగానే బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బుధవారం డీఐజీ రవి వర్మ వేములవాడలో బాధితుల నుంచి వివరాలను సేకరించారు. పోలీసులను విచారించి వెళ్లిన 24 గంటల్లోనే డీఐజీ నివేదిక మేరకు ఐజీ నాగిరెడ్డి సీసీఎస్ ఎస్‌ఐ రవీందర్‌ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ హింసాత్మక చర్యకు ఎస్‌ఐని సస్పెండ్ చేయడంపై జిల్లాలో కలకలం రేపింది.

మొదటి నుంచి వివాదాస్పదుడే....

నేరెళ్ల ఘటనలో సస్పెన్షన్‌కు గురైన సీసీఎస్ ఎస్‌ఐ రవీందర్ మొదటి నుంచి వివాదాస్పదుడుగానే పేరు తెచ్చుకున్నాడు. 2009 బ్యాచ్‌కు చెందిన రవీందర్ తొలి పోస్టింగ్‌ను కూడా జిల్లాలోనే ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. పలు రకాల అరోపణలు రావడంతో ఎస్పీకి అటాచ్ చేశారు. తిరిగి చొప్పదండికి బదిలీకాగా అక్కడి నుంచి జిల్లా ఏర్పడిన తర్వాత సిరిసిల్లకు సీసీఎస్ ఎస్‌ఐగా వచ్చారు.

హామీని నిలుపుకున్నాను..

మంత్రి కేటీఆర్

నేరెళ్ల బాధితులను పరామర్శించి ఇచ్చిన హామీని నిలుపుకున్నానని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. వేములవాడ ఆసుపత్రిలో బాధితులను మాట్లాడిన తర్వాత డీఐజీ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటానని ప్రకటించినట్లే సీసీఎస్ ఎస్‌ఐని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో వృద్ధురాలి ఆత్మహత్య

సిరిసిల్ల రూరల్ : అనారోగ్యం తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది ఎలుక మల్లవ్వ (85) అనే వృద్ధురాలు కార్గిల్‌లేక్‌లో దూకి గురువారం ఆత్మహత్యకు పాల్పడింది. పట్టణంలోని సాయినగర్‌కు చెందిన ఎలుక మల్లవ్వ రాజమల్లు దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుండేవారు. గతంలో భర్త రాజమల్లు చనిపోవడంతో మల్లవ్వ కొడుకు బాలయ్య వద్ద ఉంటోంది. ఆరు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతోంది. ఆసుపత్రుల చు ట్టూ తిరిగినా ఆరోగ్యం కుదుట పడకపోవడంతో కుటుంబానికి భారం కావద్దని బావించిన మల్లవ్వ బుధవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. సాయంత్రం వరకు ఆమె ఆచూకి లేకపోవడంతో కుటుంబీకులు గాలిస్తుండగా గురువారం తెల్లవారుజామున పట్టణ శివారులో ఉన్న కార్గిల్‌లేక్‌లో మల్లవ్వ మృతదేహం కనిపించింది. చూసిన ప్రజలు కుటుంబీకులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహన్ని తీసి పోస్ట్‌మార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కొడుకు బాలయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారిని చితకబాదిన వృద్ధురాలు

అడ్డుకొని పోలీసులకు అప్పగించిన ప్రజలు

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పాతబస్టాండ్‌లో గురువారం సాయంత్రం చిన్నారిని వృద్ధురాలు చితకబాదుతుండడంతో ప్రజలు అడ్డుకున్నారు. వేములవాడ నుంచి వృద్ధురాలు మూడేళ్ల వయస్సు గల అమ్మాయితో కలిసి సిరిసిల్ల పాతబస్టాండ్‌కు చేరుకుంది. బిస్కెట్లు కావాలని చిన్నారి మారం చేయడంతో అగ్రహానికి లోనైన వృద్ధురాలు చిన్నారిని చావు దెబ్బలు కొడుతుండడంతో అక్కడే ఉన్న ప్రజలు అడ్డుకున్నారు. చిన్నారి ఎవరూ అంటూ అడిగితే పొంతనలేని సమాధానాలు చెప్పడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పాతబస్టాండ్‌కు చేరుకుని వృద్ధురాలితో పాటు చిన్నారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.



చిన్నారి

గోదావరిఖనిలో పొగాకు, గుట్కా పట్టివేత

కోల్‌సిటీ: గోదావరిఖనిలో గురువారం భారీగా నిషేధిత పొగాకు, గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో రూ.2.54లక్షల విలువైన నిషేధిత పొగాకు, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసున్నారు. స్థానిక మారుతినగర్‌కు చెందిన కేదారి సదానందం ఇంట్లో సోదా చేయగా 1.23లక్షల విలువైన గుట్కా, పొగాకు వస్తువులు లభ్యం అయ్యాయి. చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ వద్ద 1.29 లక్షల విలువైన గుట్కా, పొగాకు వస్తువులు, మార్కండేయకాలనీకి చెందిన సాంబయ్య వద్ద 2,880 విలువ చేసే పొగాకు వస్తువులను స్వాధీనం చేసుకుని వీరిపై కేసు నమోదు చేసిట్టు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ మహేందర్, ఐడీ పార్టీ పోలీసులు ఉన్నారు.

ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట: మండలంలోని రాచాపల్లి గ్రామపంచాయతీ ప రిధిలోని మల్లన్నపల్లె గ్రామంలోని ఓ కిరాణం షాపులో రూ. 1.15లక్షల విలువ గల గుట్కా ప్యాకెట్లను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ అనుమాళ్ల నరేష్‌కుమార్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన చిదురాల అరుణ్‌కుమార్ కిరాణం షాపులో గుట్కాలు, అంబర్ ప్యాకెట్లు ఉన్న సమాచారం మేరకు గురువారం అతని ఇంట్లో సోదాలు నిర్వహించారు. నిషేదిత గుట్కాలు దొరికినట్లు ఆయన వెల్లడించారు. సుమారు వాటి విలువ రూ. 1.15లక్షల విలువ ఉంటుందని, సదరు కిరాణా షాపు యాజమానిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

యువతి ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వెన్నంపల్లిలో పురుగుల మందు తాగి బియ్యాల సౌమ్య (17)అనే యువతి మృతి చెందింది. గ్రామానికి చెందిన సౌమ్య పెద్దపల్లిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. కొన్ని రోజులుగా అనారోగ్యం, కడుపు నొప్పితో బాధపడుతుండ డంతో పలు ఆ సుపత్రుల్లో చికిత్స చేయించుకుంది. అయినా కడుపునొప్పి తీవ్రత తగ్గలేదు. దీంతో బుధవారం రాత్రి సౌమ్య క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యమంలో మృతి చెందింది. వారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ ఉమాసాగర్ తెలిపారు.



మృతి చెందిన సౌమ్య

కాంట్రాక్టర్ల కోసమే ప్రాజెక్టుల రీ డిజైన్

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: ప్రాజెక్టుల రీ డిజైన్ కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేదిగా కనబడుతున్నదని, గడిచిన అరవై ఏళ్లలో రాష్ట్రంలో ఎవరూ ప్రాజెక్టులు కట్టనట్లు, ఇప్పుడే కడుతున్నట్లు టీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడి చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తమ ప్రభుత్వ హయాంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుతో పాటు మానేర్ డ్యామ్‌ను నిర్మించామన్నారు. మానేరు నిర్మించడం వల్లే సీఎం కేసీఆర్ సిద్దిపేట నియోజకవర్గానికి తాగునీటిని తీసుకెళ్లి గెలుస్తూ వచ్చారన్నారు. ఇదే ఎస్సారెస్పీ నీటితో 2011లో ఉభయ గోదావరి జిల్లాల కంటే రికార్డు స్థాయిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వరి సాగు చేపట్టి దిగుబడులు సాధించారని గుర్తు చేశారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ చేసిందేమీ లేదని, రాష్ట్రంలోని రైతులు ప్రాజెక్టులు చూడనట్లుగా టీఆర్ఎస్ నేతలు మాట్లాడడం సరైంది కాదన్నారు.

ఎస్సారెస్పీ ద్వారా ఎన్టీపీసీకి వచ్చే 6.5 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని, మంథని ప్రాంత ఆయకట్టు భూములకు సాగునీటిని అందించేందుకు డిజైన్ చేసి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు రీ డిజైన్ పేరిట వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. తుమ్మడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి 35 కిలోమీటర్ల వరకు సొరంగం మినహా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు గ్రావిటీ ద్వారానే నీళ్లు వచ్చేలా ఇంజినీరింగ్ అధికారులు డిజైన్ చేశారన్నారు. ఇప్పుడు అలా చేయకుండా రీ డిజైన్ పేరిట ప్రాజెక్టులు చేపడుతున్నారన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ భాగాన మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్ల ఎస్సారెస్పీలోకి నీళ్లు రావడం లేదో, మరో 20 ఏళ్ల వరకు భవిష్యత్తులో ప్రాణహితపై ప్రాజెక్టులు కట్టకపోతారా అని ఆయన అన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు

తమ పార్టీకి చెందిన మర్రి శశిధర్ రెడ్డి, శాసనసభా పక్ష నేత జానారెడ్డి పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు వెళ్లి అక్కడ సాగు నీటి కోసం చేపట్టిన చిన్న చిన్న నీటి వనరుల్లాగానే ఇక్కడ కూడా నిర్మిస్తే ప్రయోజనం ఉంటుందని, వ్యయం కూడా తక్కువగానే అవుతుందని ప్రభుత్వానికి నివేదించినా పట్టించుకోలేదని తెలిపారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో ఎస్సారెస్పీ రెండో దశను స్థిరీకరించేందుకు చేపట్టిన కాంతానపల్లి ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో పక్కన పెట్టారన్నారు. ప్రాజెక్టుల ఆయకట్టు స్థిరీకరణకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. రైతులకు సాగు నీరు కాంగ్రెస్ హయాంలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించామని తెలిపారు. ప్రాజెక్టుల రీ డిజైన్, ఎత్తిపోతలకు అయ్యే ఖర్చు భారం భవిష్యత్తులో రైతులపై పడే ప్రమాదముందన్నారు. ప్రాజెక్టులకు వెచ్చిస్తున్న ఖర్చుపై ఆలోచన చేయాలని ప్రభుత్వానికి సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు వేముల రామ్మూర్తి, ఈర్ల కొమురయ్య, యాట మల్లారెడ్డి, శశిభూషణ్ కాచె, నల్లగొండ కుమార్, మంథెన నర్సింగ్, కడార్ల శ్రీనివాస్, కనుకుంట్ల సదానందం, ఎండీ తాజ్, పెర్క సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఎంసెట్ విద్యార్థులకు కౌన్సెలింగ్

● వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ కోర్సులలో సీట్ల భర్తీ

● షెడ్యూల్ ప్రకటించిన వ్యవసాయ యూనివర్సిటీ

జగిత్యాల అగ్రికల్చర్: తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ కోర్సుల్లో సీట్లభర్తీకి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎస్.సుధీర్‌కుమార్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు షెడ్యూల్ కూడా ప్రకటించారు. ర్యాంకుల ఆధారంగా తేదీలను ప్రకటించి, విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. యూనివర్సిటీలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు ఓపెన్ కేటగిరిలో 187 నుంచి 1200వ ర్యాంక్ వరకు, మధ్యాహ్నం 2గంటలకు 1201-1700 ర్యాంకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. 29న ఉదయం 10గంటలకు ఒపెన్‌లో 1701-2100, మధ్యాహ్నం 2 గంటలకు 2101-2500 ర్యాంకు వరకు, 30న ఉదయం ఒపెన్‌లో 2501-2900, మధ్యాహ్నం 2901-3200వరకు, 31న ఉదయం 3201-3600 ర్యాంకు వరకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు బీసీ-ఎ ఫార్మర్, నాన్ ఫార్మర్ కోటాల కింద 405-7300 ర్యాంకు వరకు, మధ్యాహ్నం 2 గంటలకు బీసీ-బి కేటగిరిలో 187-4600 ర్యాంకు గలవారు, సెప్టెంబర్ 4న ఉదయం 10 గంటలకు బీసీ-సీ కేటగిరిలో 1193-10000 వరకు, ఉదయం 11 గంటలకు బీసీ-డి కేటగిరిలో 396-4400 ర్యాంక్ వరకు, మధ్యాహ్నం 3 గంటలకు బీసీ-ఈ కేటగిరిలో 257-8000 ర్యాంక్ వరకు, సెప్టెంబర్ 5న ఉదయం 10 గంటలకు ఎస్సీ కేటగిరిలో 768-6600 వరకు, మధ్యాహ్నం 2 గంటలకు 6601-8000 వరకు, సెప్టెంబర్ 6న ఉదయం 10 గంటలకు ఎస్టీ కేటగిరిలో 895-6000 వరకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హజరు కావాల్సి ఉంటుంది. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

కేసీఆర్ సింహం కాదు నక్క

● 30 నుంచి నేరెళ్లలో ఆమరణ దీక్ష ● కాంగ్రెస్ నేత వి హనుమంతరావు

వేములవాడ: సీఎం కేసీఆర్ సింహం కాదు.. నక్క అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు వి హనుమంతరావు అన్నారు. వేములవాడలోని డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులను గురువారం ఆయన పరామర్శించి, గాయాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన కొడుకు సింహంతో పోల్చుతున్నారని, కానీ ఆయన సింహం కాదు నక్క అని అన్నారు. నేరెళ్ల గ్రామస్థులను పోలీసులు అన్యాయంగా చిత్రహింసలు పెట్టారని, థర్డ్ డిగ్రీ ప్రయోగించడానికి వారేమైనా నక్సలైటా, నయీం గ్యాంగు సభ్యులా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రజాకార్ల రాజ్యాన్ని కళ్లకు కట్టనట్లుగా చూపిస్తున్నారని, దుబాయ్ షేకుల పాలనలోనూ ఇలాంటి చిత్రహింసలు ఉండవన్నారు. బాధితుల మర్మాంగాలకు కరెంట్ షాకు పెట్టారని, తన జీవితంలో ఇంత దారుణమైన సంఘటనను ఇప్పటివరకు చూడలేదని విమర్శించా రు. నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి వచ్చిన వారిని టూరిస్టులుగా అభివర్ణిస్తున్న కేటీఆరే పెద్ద టూరిస్టు అన్నారు. ఇసుక మాఫియా అనవద్దంటే కేటీఆర్ మాఫియా అనాలా అని ప్రశ్నించారు. కేసీఆర్ దొరతనాన్ని ఊరూరా తిరిగి ఎండగడతానని, నేరెళ్ల బాధితులకు ఒక్కొక్కరికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి మెరుగైన వైద్యం అందించాలని డి మాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 30 నుంచి నేరెళ్ల లో ఆమరణ దీక్ష చేపడతానని హెచ్చరించారు. నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేందుకు అవసరమైతే రా హుల్‌గాంధీ, సీతారాం ఏచూరి, మాయావతి, రాజా వంటి జాతీయస్థాయి నాయకులను తీసుకువస్తాన న్నారు. బాధితులను పరామర్శించడానికి వచ్చిన మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను అవమానించిన సీఎం కేసీఆర్ మొత్తం దళితులను అవమానించారని ఆరోపించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, నాగం కుమార్, ముడికె చంద్రశేఖర్, నాగుల విష్ణుప్రసాద్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేశ్ తదితరులు ఉన్నారు.


బాధితులను పరామర్శిస్తున్న వి.హనుమంతరావు

నేరెళ్ల ఘటనపై డీఐజీ నివేదిక ఏకపక్షమే

సిరిసిల్లరూరల్: నేరెళ్ల ఘటనపై డీఐజీ రవివర్మ ఏకపక్షంగా విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక అందజేశారని సీసీఎస్ ఎస్సై రవీందర్ సస్పెన్షన్ కంటి తుడుపు చర్య అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో ఎస్పీతో పాటు 18 మంది పోలీసులు బాధితులను చిత్రహింసలు పెట్టారన్నారు. ఎస్పీని కలిసేందుకు వెళ్లిన బాదిత కుటుంబాలతో నిర్లక్ష్యంగా మాట్లాడారని తెలిపారు. డీఐజీ కేవలం బాధితులతోనే మాట్లాడి విచారణ చేపట్టారని, బాధిత కుటుంబాలను విచారించి సంఘటన స్థలాలను పరిశీలించకుండా ఏకపక్షంగా విచారణ చేపట్టి నివేదికను అందించారని ఆరోపించారు. ఈ ఘటనలో ఎస్పీతో పాటు పాల్గొన్న 18 మంది పోలీసులను సస్పెండ్ చేసి, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చే సే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేరెళ్ల బాధితులకు వైద్యపరీక్షలు


బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు


ఎంజీఎం వైద్యులకు పరిస్థితి వివరిస్తున్న స్థానిక వైద్యుడు మనోహర్, బీజేపీ నేత బండి సంజయ్

వేములవాడ : నేరెళ్ల బాధితులకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి చెందిన వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించారు. పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురై జైలునుంచి విడుదలైన అనంతరం ఆరుగురు బాధితులు వేములవాడలోని డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో చేరి ఇన్‌పేషెంట్లుగా చికిత్స పొందుతున్నారు. అయితే బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకుగాను హైదరాబాద్ తరలించాలని, ఇందుకుగాను వారిపై ఉన్న కండిషన్ బెయిల్‌ను సడలించాలని బాధితుల తరుపు పిటిషనర్ హైకోర్టును కోరారు. ఈ మేరకు వరంగ ల్ ఎంజిఎంకు చెందిన ఇద్దరు సీనియర్ వైద్యులు వేములవాడలో బాధితులకు వైద్యపరీక్షలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఆదేశాల మేరకు వరంగల్ ఎంజిఎం ఫోరెన్సిక్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ టి.కృపాల్‌సింగ్, జనరల్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ జి.చంద్రశేఖర్ గురువారం ఉదయం వేములవాడ ఆసుపత్రికి చేరుకుని బాధితులు పెంట బానయ్య, కోల హరీష్, పసుల ఈశ్వర్, గందం గోపాల్, చెప్యాల బాలరాజు, బత్తుల మహేశ్‌లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి ఉన్న శారీరక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ కె.మనోహర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్ బాధితుల స్థితిగతులను, ఇప్పటి వరకు అందించిన చికిత్స వివరాలను వారికి తెలిపారు. కాగా, వైద్య పరీక్షల నివేదికను కోర్టుకు సమర్పిస్తామని డాక్టర్లు వెల్లడించారు.


అలరించిన జానపద కళలు

● ఘనంగా ఒగ్గుకథ పితామహుడు మిద్దె రాములు జయంతి


కేక్ కట్ చేస్తున్న డీపీఆర్వో తదితరులు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : తెలంగాణ జానపద కళలు అలరించాయి. ఒగ్గుకథ, బుర్రకథ, యక్షగానం, కోలాటం, ఓగ్గుడోలు, ఇతర ప్రదర్శనలతో కళాకారులు ఆకట్టుకున్నారు. గురువారం రాత్రి సిరిసిల్ల వాసవి కల్యాణ మండపంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఓగ్గుకథ పితామహుడిగా అంతర్జాతీయ ఖ్యాతిని పొందిన మిద్దె రాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల ధశరథం జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్‌గౌడ్, మిద్దెరాములు కళాపీఠం వ్యవస్థాపకులు మిద్దెపర్శరాములు, జిల్లా అధ్యక్షుడు తీగల రాజేశంగౌడ్, ఒడ్డెపల్లి సత్యంలు కేక్ కట్ చేశారు. దాదాపు నాలుగు గంటల పాటు తెలంగాణ సాంప్రదాయ జానపద కళారూపాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒగ్గుకథకు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకురావడంలో మిద్దె రాములు కృషి గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి సుంచు లింగన్న, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


ప్రదర్శనలిస్తున్న కళాకారులు



జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ంవైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథక ప్రారంభోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలూ తరలొచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు చప్పట్లు, ఈలలతో సభను హోరెత్తించారు. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్

సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకుంటున్న కళాకారులు

నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద సభావేదికపై టీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు

ఎస్సారెస్పీ వద్ద ఏర్పాటు చేసిన భారీ కటౌట్

పోలీసుల బందోబస్తు

ప్రాంగణంలో పులిహోర తింటున్న రైతులు

వర్షానికి పరదా అడ్డుపెట్టుకున్న పోలీసులు

ఎస్సారెస్పీ వద్ద స్తంభించిన ట్రాఫిక్

సభావేదిక వద్దకు వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

శంకుస్థాపన పనులకు పూజ చేస్తున్న కేసీఆర్

సభా ప్రాంగణంలో ఎండవేడిమికి పేపర్లను అడ్డుపెట్టుకున్న మహిళలు

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం

పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి

సభలో కేసీఆర్‌కు సన్మానం

చిటీల్స్



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొబెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

పదాలు గుర్తించండి



L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	P	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	P	V	X	E	H	L	T	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	P	E	T	E

Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

చుక్కలు కలపండి



జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి




నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

నేడే బ్రహ్మాండమైన విడుదల



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
ASIAN SPB MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
ASIAN అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా - చింతల్
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 8.45,8.45,11.30,11.45,2.45,4.00,5.15,7.45,9.45,11.00
PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00
PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10
PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00
PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
INOX 10.00,1.00,4.05,7.10,10.15
Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25
Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20
Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20
Cinépolis 10.00,1.05,4.10,7.15,8.00,10.20
Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,4.40,10.50
Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
HVK MULTIPLEX 10.45,1.45,4.45,10.30
ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
SVC ప్రతీమా - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,10.30,11.30,2.15,5.00,7.45,8.15,10.30

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20

INOX - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

MULTIPLEX RVK L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC కరీంనగర్ - 11.15,7.40,10.25

9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,6.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు
ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789

వసుంధర(భారత్)
ఫోన్ : 2259599
బు.నె : 9440156781
ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

- బాధితులకు సాయం అందేలా ఎమ్మెల్యే చొరవ
- మూడున్నరేళ్లలో సుమారు 250 మందికి లబ్ధి

కరీంనగర్ రూరల్: కష్టకాల సమయంలో అందే సాయం గోరంతైనా కొండంత భరోసానిస్తుంది. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాల్లో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు కొంత ఆర్థిక సాయాన్ని అందిస్తూ వారికి కొండంత అండగా సీఎంఆర్‌ఎఫ్ పథకం నిలుస్తోంది. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ చెక్కులు మంజూరవుతూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. నియోజకవర్గంలోని ఉమ్మడి మండలంలో సీఎంఆర్‌ఎఫ్ పథకానికి దరఖాస్తు చేసుకున్న బాధితులకు సాయం అందేలా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కృషి మరువలేమని బాధితులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని వందలాది మందికి లక్షలాది రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేయడంలో ఎమ్మెల్యేల కీలకపాత్ర పోషిస్తున్నారు. గడిచిన మూడేన్నరేళ్లలో నియోజకవర్గంలోని ఉమ్మడి మండలాలతోపాటు కరీంనగర్ పట్టణ ప్రజలు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయానికి 260 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 250 మందికి సుమారు 35 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందింది.


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ (ఫైల్)

● ఆర్థిక సాయం పొందే విధానం..

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం పొందాలనుకునే నిరుపేదలు ఆధార్‌కార్డు, తెలుపు రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులతోపాటు ఒక పాస్‌పోర్టుసైజ్ ఫోటో జత చేయాలి. వాటితో పాటు ఆసుపత్రి నుంచి వైద్యులు జారీ చేసిన డిశ్చార్జీ సమ్మరీ, ఆసుపత్రికి చెల్లించిన బిల్లుల పత్రాలు, వందల కొనుగోలు బిల్లులు, రోగ నిర్ధారణ పరీక్ష బిల్లులతో కూడిన నివేదికపై వైద్యుల సంతకాలు, రిజిస్ట్రేషన్ నెంబర్‌తో కూడిన ముద్రవేసి దరఖాస్తు అందజేయాలి.

ఆర్థికంగా భరోసా కల్పించారు



- కొండయ్య, చామనపల్లి

ప్రమాదంలో నా కుడి కాలుకు తీవ్రంగా గాయమైంది. అప్పు చేసి శస్త్ర చికిత్స చేసుకున్నా. సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే ఎమ్మెల్యే 32 వేల రూపాయలు ఇప్పించి ఆర్థికంగా భరోసను కల్పించారు.

ఆదుకున్నారు



- బూస చంద్రయ్య, ఇరుకుల్ల

అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాను. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందించారు. కష్టకాలంలో డబ్బులు అందించి ప్రభుత్వం తరపున ఆదుకున్నారు.



శివ : జయ జానకి నాయక
వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి
రాజాడీలక్స్ : దర్శకుడు
సాయికృష్ణ : గౌతమ్‌నంద
తీరందాజ్ : ఫిదా
శ్రీ తిరుమల : నేనే రాజు..
మమత : లై

ప్రతిమ మల్టీప్లెక్స్

స్క్రీన్-1:
లై (తె): 11.15ఉ, 10.25రా, 7.40రా,
ఫిదా: 2మ, 4.50సా,

స్క్రీన్-2:
జయ జానకి నాయక (తె): 11ఉ, 7.45రా, 10.40రా,
నేనే రాజు నేనే మంత్రి (తె): 1.50మ, 4.45సా,

ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ


చంద్రయ్య

కరీంనగర్ రూరల్: మండలంలోని ఎలబోతారం గ్రామంలోని ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయిని చంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా కూన కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా జెట్టి సాగర్, గౌరవ అధ్యక్షుడిగా వెంకటయ్య, కోశాధికారిగా రాజనర్సు, ప్రచార కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా శేఖర్, వేణు, సంతు, మల్లేష్, రాయమల్లు, రవీందర్, సందీప్, రాజయ్య, చంద్రయ్య ఎన్నికైనారు.

అల్ఫోర్స్‌లో ఓటర్ల అవగాహన సదస్సు


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో రాజాగౌడ్

కొత్తపల్లి: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గల అల్ఫోర్స్ హైస్కూల్ (సిబిఎస్ఇ)లో ఓటర్ల అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి బి రాజాగౌడ్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ జనవరి 25వ తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవంగా పరిగణించేలా చేశారన్నారు. కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి, తహశీల్దార్ రాజేందర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోచంపాడ్ సభకు తరలిన నాయకులు


సభకు బయలు దేరిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నాయకులు, కార్యకర్తలు

కొత్తపల్లి: నిజామాబాద్ జిల్లాలో శ్రీరాం సాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవన పథకం శంకుస్థాపన, బహిరంగ సభకు కరీంనగర్ ఉమ్మడి మండలాల నుంచి బారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పలు గ్రామాల నుంచి బస్సుల్లో వివిధ వాహనాల్లో బయలు దేరిన వాహనాలను కొత్తపల్లి శివారులో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ బహిరంగ సభకు ఎంపీపీ వాసాల రమేష్, జెడ్పీటీసీ ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జువ్వాడి రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు నందెల్లి పద్మ ప్రకాష్, కాసారపు శ్రీనివాస్, ఆరె అనిల్ కుమార్, కొమ్ము హేమలత రవి కిరన్, అలివేణి మంగ శేఖర్‌రావు, లక్ష్మీ, ఎంపీటీసీలు తుల బాలయ్య, రామస్వామి, పాదం మాలతి రాజు, ఎదుల్ల రాజశేఖర్, బద్దిపెల్లి శ్రీనివాస్, కార్యకర్తలు, రైతులు, తదితరులు తరలి వెళ్లారు.

కరీంనగర్ రూరల్: కరీంనగర్ రూరల్ మండలంలోని రైతులు టీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. మొగ్దుంపూర్ రైతులు సుమారు 150 మంది వెళ్లారు. చెర్లబూత్కూర్ గ్రామంలో ఉపసర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ రైతులు రెండు బస్సులలో వెళ్లగా, కొండాపూర్‌లో టీఆర్ఎస్ నాయకులు మారుతి ఆధ్వర్యంలో 120 మంది వెళ్లారు. ఇరుకుల్ల గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జువ్వాడి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో వెళ్లారు. దుర్శేడ్, గోపాల్‌పూర్‌లలో సర్పంచ్ మల్లయ్య, తోట లక్ష్మి, తిరుపతి ఆధ్వర్యంలో సుమారు 250 మంది వెళ్లారు. చేగుర్తి, వల్లంపాడ్, ఎలబోతారం, తీగలగుట్టపల్లి గ్రామంలో కాశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఆరెపల్లిలో తుల బాలయ్య ఆధ్వర్యంలో వెళ్లారు. మారుతి, అంజిరెడ్డి, మల్లారెడ్డి, నర్సయ్య, సంపత్‌రావు, నెరెళ్ల శ్రీనివాస్, మహేశ్, తిరుపతి, మంద రాయమల్లు, మల్లయ్య, గంట శంకరయ్య, స్వామి, మునిరాజు, నరేశ్‌రెడ్డి, అజేయ్ గౌడ్, పాషా, భద్రయ్య, శ్రీధర్, తదితరులు వెళ్లారు.


సభకు తరలి వెళ్తున్న టీఆర్ఎస్ నాయకులు

అత్యవసరం



ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208

బ్లడ్ బ్యాంకులు..

సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	85.00	90.00
విత్‌స్కిన్	136.00	136.00
స్కిన్‌లెస్	160.00	166.00
బోన్‌లెస్	300.00	320.00

కోడిగుడ్ల ధరలు


రైతు ధర (100) 340.00
రిటేల్ (100) 360.00



పేరు	కిలో ధర. రూ.			పప్పులు	
టమాటలు	50.00	చిక్కుడు కాయ	60.00	శనగపప్పు	120.00
బెండకాయలు	40.00	కాలిఫ్లవర్	60.00	కంది పప్పు	100.00
పచ్చి మిర్చి	60.00	క్యారెట్	80.00	పెసర పప్పు	80.00
బీరకాయలు	50.00	సొరకాయ(ఒకటి)	20.00	మినప పప్పు	110.00
కాకరకాయలు	50.00	ఆలుగడ్డ	20.00	గోధుమ పిండి	32.00
ఉల్లి(తెల్లది)	15.00	గంగవాయిలికూర	20.00	గోధుమ రవ్వ	35.00
క్యాబేజీ	30.00	చుక్కకూర	50.00	మైసూర్‌పప్పు	75.00
వంకాయలు	30.00	చామగడ్డ	40.00	శనగ పిండి	130.00
బీన్స్	50.00	పాలకూర	40.00	చింతపండు	100.00
దొండకాయలు	40.00	తోటకూర	30.00	ఎల్లిగడ్డలు	160.00
గోరుచిక్కుడు	60.00	కొత్తిమీర	160.00	అల్లం	60.00
కూరఅలసంద	30.00	కీరదోసకాయ	40.00	చక్కెర	42.00
		మటన్(పొట్టేలు)	500.00		

బియ్యం ధరలు (క్వింటాలుకు..)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	4200	3800
హెచ్‌ఎంటీ	4400	3900
ఎర్రమల్లెలు	3000	2800
స్వర్ణమసూరి	3400	2500
జై శ్రీరాం	5000	4200



బులియన్



బంగారం
(24క్యారెట్లు) : 30,150
(22క్యారెట్లు) : 27,620
వెండి(కిలో) : 40,800

సీపీఎస్ రద్దు చేయాలి

● పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి
● డీటీఎఫ్ రాష్ట్ర, జిల్లా బాధ్యుల డిమాండ్

గంగాధర: కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి కిషన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కె కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి సంతోష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ సరితకు వారు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004లో నియామకమైన ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ పెన్షన్ పథకంను అమలు చేస్తుందన్నారు. దీనివల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎన్‌పీఎస్ పెన్షన్ విధానం రద్దు చేసి పాత విధానాన్నే అమలు చేయాలని కోరారు. ఎన్‌పీఎస్ వల్ల రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నెలకు రూ. వేలకు మించి పెన్షన్ రావడంలేదన్నారు. పాత విధానం అమలు చేస్తే రూ. 10 వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. 1982లో కోర్టు తీర్పును గౌరవించి 2004లో నియామకమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తహసీల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఎం శ్రీనివాస్, పలువురు డీటీఎఫ్ నాయకులు ఉన్నారు.

చొప్పదండి: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు దామెర ఏసురెడ్డి, అశోక్, రాంకిరణ్, సత్యనారాయణ, జీవీ లక్ష్మీనారాయణ, శ్రీధర్, మల్లేశం, శ్రీనివాస్, కనకయ్య పాల్గొన్నారు.




తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న డీటీఎఫ్ నాయకులు, చొప్పదండిలో నిరసన చేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

గ్రామాభివృద్ధిలో పన్ను వసుళ్లే కీలకం

● డీపీవో నారాయణరావు

రామడుగు: గ్రామాభివృద్ధిలో పన్నుల వసూళ్లే కీలకమని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు అన్నారు. మండలంలోని వెలిచాలలో పంచాయతీ కార్యదర్శులు, ఈవోపీఆర్‌డీలకు జిల్లాస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి, నల్ల తదితర పన్నులను పూర్తిస్థాయిలో వసూలు చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతికన చేపట్టాలన్నారు. ప్రజాప్రతినిధుల సహకారం తీసుకొని అన్ని గ్రామాలను ఓడీఎఫ్‌గా నిలిపాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధారాణి, స్థానిక సర్పంచ్ వీర్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

పోచంపాడుకు తరలిన టీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి: సీఎం బహిరంగ సభకు స్థానిక ఎంపీపీ భూంరెడ్డి, జడ్పీటీసీ సొంబయ్య ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పోచంపాడుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునర్జీవంతో ఈ ప్రాంతానికి ఎంతో లాభం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.


పోచంపాడుకు వెళ్తున్న టీఆర్ఎస్ నాయకులు

గంగాధర: పోచంపాడులో సీఎం బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు గురువారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. కాళేశ్వరం, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టును నింపే పునరుజ్జీవ సభకు దాదాపు 2,500 మంది ఆర్టీసీ బస్సుల్లో వెళ్లారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు ప్రత్యేక చొరవ చూపించి జనాన్ని తరలించారు.

రామడుగు: మండలంలోని టీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పోచంపాడులో జరిగే సీఎం సభకు గురువారం తరలివెళ్లారు. టీఆర్ఎస్ యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రామడుగు ప్యాక్స్ చైర్మెన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు జెండాను ఊపి వాహనాలను ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, కొక్కెరకుంట విండో చైర్మెన్ ఒంటెల మురళీకృష్ణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జుపాక కరుణాకర్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ

గంగాధర: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను గురువారం పంపిణీ చేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 14,025 మంది పిల్లలు ఉండగా, గురువారం 13,406 మంది చిన్నారులకుమాత్రలను పంపిణీ చేశారు. 1 నుంచి 19 వయస్సు గల వారికి ఈ నెల 23 వరకు మాత్రల పంపిణీ చేయనున్నారు.


విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఎంఈవో

చొప్పదండి: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. చొప్పదండి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్ విద్యార్థులకు మందులను పంపిణీ చేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో వైద్యులు అమర్‌నాథ్, శ్రీకర్, సీహెచ్‌వో ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. రాగంపేట జడ్పీ పాఠశాలలో ఎంఈవో రాజస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.

రామడుగు: మండలంలోని అన్ని గ్రామాల్లో నులిపురుగుల నివారణ మందులు గురువారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ఎంపీడీవో రాధారాణి, గోపాల్‌రావుపేటలో ఏడీఎంహెచ్‌వో డాక్టర్ రవీందర్‌లు పాఠశాలల్లో విద్యార్థులకు మందుల పంపిణీని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ నవీన, ఎంఈవో వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ప్రణాళికతో అభ్యసనాభివృద్ధికి తోడ్పడాలి

● అభ్యసనాభివృద్ధి జిల్లా పర్యవేక్షణ అధికారి ప్రభాకర్‌రావు


రికార్డులు పరిశీలిస్తున్న ప్రభాకర్‌రావు

గంగాధర: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ముందస్తుగా రూపొందించిన ప్రణాళికను అనుసరించి అభ్యసనాభివృద్ధికి తోడ్పడాలని అభ్యసనాభివృద్ధి జిల్లా పర్యవేక్షణ అధికారి ఏనుగు ప్రభాకర్‌రావు సూచించారు. మండలంలోని గట్టుభూత్కూర్, ఆచంపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు. అభ్యసనాభివృద్ధికి ఉపాధ్యాయులు ముందస్తుగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం విద్యాబోధన చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. అభ్యసనాభివృద్ధికి ఉపాధ్యాయులు తీసుకుంటున్న చొరవ ఎలా ఉందని ఆయా పాఠశాలల్లోని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తెలుగు, ఆంగ్ల, లెక్కల ప్రారంభ పరీక్షల సమాధాన పత్రాలను, గ్రూపుల విభజన, రోజూ వారి ఉపాధ్యాయుల ప్రణాళికల ఫైల్స్‌ను పరిశీలించారు. ఆంగ్లం, లెక్కలు, తెలుగు విద్యాబోధన చేసిన తీరు, విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. అభ్యసనాభివృద్ధిపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపాలని వారికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆయా పాఠశాలల హెచ్ఎంలు భాస్కర్, ఉమేశ్, మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎన్నికలపై అవగాహన పెంచుకోవాలి

● ఎంపీడీవో రాధారాణి

రామడుగు: ఎన్నికలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో రాధారాణి అన్నారు. మండలంలోని గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చైల్డ్ క్యాబినెట్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభలకు జరిగే ఎన్నికలు, వాటి నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కలిగించడం కోసం పాఠశాలల్లో మాక్ పోలింగ్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు.


కౌంటింగ్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

చొప్పదండి: తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు చేపూరి సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజయ్యకు వినతిపత్రం అందించారు. మహారాష్ట్ర, కర్ణాటకలలో అధికారికంగా నిర్వహిస్తున్నా తెలంగాణలో మాత్రం నిర్వహించడంలేదని, ఈ సెప్టెంబర్ 17న విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు భూమయ్య, అజేందర్, వంశీకృష్ణ, హరీశ్, శ్రీనివాస్, సంతోష్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: సెప్టెంబర్ 17 వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరుతూ గురువారం గంగాధర తహసీల్దార్ సరితకు బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కోల అశోక్, బీజేవైఎం మండలశాఖ అధ్యక్షుడు పెంచాల చందు, ఆ పార్టీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని అప్పటి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అదే బాటను అనుసరిస్తుందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అధికారికంగా నిర్వహించాని వారు ఇచ్చిన వినతి పత్రంలో డిమాండ్ చేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన వారిలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పెరుక శ్రీకాంత్, నాయకులు చెన్నోజుల మునీందర్, ముత్యాల హన్మంతు, చిందం ఆంజనేయులు, రామాజంం, చంద్రయ్య, మహేశ్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.


తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

రామడుగు: తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు తహసీల్దార్ ముబీన్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి, అధికారికంగా వేడుకలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాలను ఎగురవేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పు రాంకిషన్ , జిల్లా కార్యదర్శి జిన్నారం విద్యాసాగర్, పొన్నం ।శివాస్‌గౌడ్, కట్ట రవీందర్, డబుల్‌కర్ రాజు, కోస్న వేణుగోపాల్‌రెడ్డి, అంజిబాబు, ఐలయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15
PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
BIG Cinemas SHAMEERPET బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis KUKATPALLY మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,8.00
Cinépolis CCPL - MALKAJGIRI సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
TIVOLI SECUNDERABAD టివోలి ఎ/సి -11.00,4.50,7.50
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
MIRAJ మీరాజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
INOX GVK జివికె - బంజారాహిల్స్ 2.00,7.30
INOX M.P. Mall ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
ASIAN RADHIKA MOVIEPLEX రాధికా ఎ/సి - కాప్రా 1.45,7.40
ASIAN SHIVA GANGA ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 2.45,9.30
ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళి డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ

శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?**
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. **Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?**
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. **Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).**
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. **Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).**
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. **Cash Management Bills will have the generic character of which of the following ?**
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. **The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?**
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. **It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?**
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. **Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?**
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. **Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?**
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. **Which categories come under 'priority sector' in banks?**
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. **What is 'BHARAT 22' ? Give details ?**
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. **What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?**
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. **During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?**
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. **Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?**
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. **Government had decided to open six new DRTs at which places ?**
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),

BANK PO/ CLERKS EXAM SPECIAL

c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. **Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?**
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. **Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?**
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. **The term "all-inclusive interest" includes which of the following?**
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. **What is currency of South African?**
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. **Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'standby credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?**
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. **At present in RBI, how many Dy. Governors are working?**
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. **Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?**
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. **Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?**
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. **What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?**
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. **Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?**
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. **How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?**
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. **Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?**
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. **What is the current grading pattern of NAAC for accreditation?**
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. **As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?**
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. **Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?**
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. **1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?**
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS					
		9) a	15) e	21) d	27) b
		10) e	16) e	22) b	28) e
1) b	5) b	11) d	17) e	23) b	29) d
2) a	6) a	12) a	18) d	24) b	30) a
3) a	7) a	13) a	19) c	25) e	31) b
4) b	8) e	14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫిలోన్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యూమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సెన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
1) ఎ	8) డి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
2) బి	9) సి	17) సి	26) డి	35) సి	44) డి
3) సి	10) బి	18) సి	27) ఎ	36) సి	45) సి
4) బి	11) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
5) ఎ	12) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
6) డి	13) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
7) సి	14) బి	22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in


ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 కరీంనగర్
శుక్రవారం ○ 11- 8 -2017



పాములతో జాగ్రత్త

- పొలాల్లో పొంచి ఉన్న ప్రమాదం
- అప్రమత్తతోనే నివారణ



కరీంనగర్ క్రైం : వర్షాకాలంలో పాముల బెడద రైతులతో పాటు గ్రా మీణ ప్రాంత ప్రజలను వణికిస్తుంది. వ్యవసాయ క్షే త్రాల్లో సాగుకు సన్నద్ధ మవుతున్న సమ యంలో సర్పాలు ప్రాణసంకటంగా మారాయి. సాధారణంగా ప్రతి సంవత్సరం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు పాములు, ఇతర విష కిటీకాల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వాటి నుంచి ప్రాణాలను రక్షించుకోవడానికి అప్రమత్తతే ప్రమాదమని నిపుణులు సూచిస్తున్నారు. జిల్లాలో వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయలను రై తులు ఎక్కువగా సాగు చేస్తుంటారు. రాత్రి సమయంలో రైతులు పంట పొలాల వద్దకు వెళ్లిన సమయంలో చెట్ల పొదల్లో, గట్టున బొరిగల్లో నివాసం ఏర్పరుచుకున్న విష సర్పాలు, కిటీకాలు బయటకు వచ్చి కాటు వేస్తుంటాయి.ధాన్యం సంచుల కింద, గడ్డివాముల వద్దకు కప్పలు, ఎలుకలు ఎక్కువగా వస్తుంటాయి. వాటిని తినడానికి పాములు వస్తాయి. అదే సమయంలో రైతులు అప్రమత్తం లేని సందర్భంలో పాముకాటుకు గురవుతున్నారు.

● అన్ని సర్పాలు ప్రమాదం కాదు..

కనిపించే పాములన్ని విషపూరితమైనవి కావు. కట్లపాము, నాగుపాము వంటి 15 శాతం పాములతోనే ప్రాణాలకు నిప్పు పొంచి ఉంది. సాధారణంగా 50 శాతం పాములు విషరహితమైనవే. చికిత్స తీసుకుంటే సమస్యను అధిగమించవచ్చు.

● కట్లపాము...

కట్లపాము కాటు వేసిన వెంటనే విషం రక్తంలో కలుస్తుంది. దీంతో ప్రాణ ప్రా యం ఎక్కువ. పాముకాటు వేసిన వెంటనే ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అం దించాలి. విషం రక్తంలోకి ప్రవహించక ముందే చికిత్స అందిస్తే ప్రాణప్రాయం నుంచి బయట పడవచ్చు.

● నాగుపాము...

ఈ పాము కాటు వేసిన 15 నిమిషాల్లో విషం ఎక్కువగా ఎక్కుతుంది. ప్రాథమి కంగా పాము కాటు వేసిన చోట గాయాన్ని తొలగించాలి. ఆసుపత్రిలో చేర్పించాలి. దీని విషం నాడి వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

● రక్తపింజర...

ఈ పాము అటవీ ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తుంది. ఇది కాటు వేసిన రెండు గంటల తర్వాత విషం శరీరానికి ఎక్కుతుంది. పాము కాటేసిన వెంటనే విషాన్ని తొలగించేందుకు ప్రాథమిక చికిత్స అవసరం.

● జేరిపోతు, నీరుకట్టె...

ఈ రెండు రకాల పాములు కాటు వేసిన ఎలాంటి ప్రమాదం లేదు. వీటికి విషం ఉండదు. చాలా మంది పాము కాటు వేసిందున భయంతో సగం చనిపో తారు. ఇది కాటు వేసిన వెంటనే ప్రాథమిక చికిత్స అందించాలి.

శాంతితోనే అభివృద్ధి సాధ్యం

- షాషామహల్, అమీర్‌నగర్‌లో కార్డన్‌సెర్చ్
- ధృవపత్రాలు లేని 14 వాహనాలు సీజ్
- సీపీ వీబీ కమలాసన్ రెడ్డి



మాట్లాడుతున్న సీపీ వీబీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం : శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని, శాంతి భద్రతల పరిరక్ష ణకు పాటు పడుతున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి అన్నారు. గురువారం క రీంనగర్‌లోని షాషామహల్, అమీర్‌నగర్‌లలో పోలీసులు కార్డన్ సెర్చ్‌ను నిర్వహించారు. సో దాల అనంతరం పోలీస్ కమిషనర్ వీబీ కమ లాసన్‌రెడ్డి కాలనీవాసులతో మాట్లాడుతూ వి విధ మతాలకు చెందిన ప్రజలు సోదర భా వంతో శాంతియుత వాతావరణంలో పండు గ లు జరుపుకోవాలని అన్నారు. వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉంటూ మతసామ



పట్టుబడిన ద్విచక్ర వాహనాలు

రస్యాన్ని కాపాడాలని కోరారు. ప్రజలకు భద్ర త పట్ల భరోసా కల్పిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకే పోలీసు శాఖ ఆధ్వర్యంలో వి విధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. స్మార్ట్ సిటీ నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు కోట్లాది రూపాయలను మంజూరు చేశాయన్నారు. కల్తీ,నకిలీ వస్తువుల నియంత్ర ణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కల్తీ,నకిలీ వస్తువుల తయారీ, అమ్మ కాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు పోలీసులకు అందించాలని కోరారు. ఏవైనా స మస్యలపై, అక్రమ కార్యకలాపాలు, సాంఘికశ క్తులకు సంబంధించిన సమాచారాన్ని నేరుగా పోలీస్ ఠాణాలకు రాకుండా పోలీసులకు ఫిర్యా దు చేసే అవకాశం ఉన్న హాక్‌ఐ ని ప్రజలు స ద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్న ప్రతి పౌరుడు హాక్‌ఐ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. నేరాల నియంత్రణ, ఛేధనకు దోహదపడే సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీలలోని ప్రజ లు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కో రారు. ఉదయం 5 గంటల నుంచి 8 గం టల వరకు షాషామహల్, అమీర్‌నగర్ లలో నిర్వహించిన తనిఖీలలో సరైన ధృ వీకరణలు లేని 13 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. యునాని మందులను తయా రు చేస్తున్న కేంద్రంపై పోలీసులు దాడి జరిపారు. సదరు ఉత్పత్తులపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కు సమాచారం అందించారు. ఈ కార్యక్రమం లో రూరల్ ఏసీపీ వి తిరుపతి, సిఐలు తుల శ్రీనివాసరావు, టి మహేష్‌గౌడ్, జి విజయ్ కుమార్‌లతోపాటు వివిధ విభాగాలకు చెందిన 150 మంది పోలీసులు పాల్గొన్నారు.



యునాని ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహిస్తున్న సీపీ

హుజూరాబాద్‌లో బైపాస్ రోడ్డు

సర్వేను ప్రారంభించిన అధికారులు

హుజూరాబాద్: జగిత్యాల నుంచి వరంగ ల్‌కు ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం (నేషనల్ హైవే) నాలుగు వరుసల రహదారికి అనుమతి నిచ్చింది. ఇందుకోసం కిలోమీటరుకు రూ.28 కోట్ల రూపాయలు కేటాయించింది. ఇటీవలనే ల్యాండ్ సర్వే కూడా నిర్వహించారు. వరంగల్ నుంచి హుజూరాబాద్‌కు రాకుండా కరీంనగర్, జగిత్యాల వెళ్లేవారికి సులభంగా ఉండాలనే ఉద్దే శ్యంతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. హుజూరాబాద్ పట్టణం నుంచి మొదట ఫ్లైఓవ ర్ వేస్తారని సర్వే నిర్వహించారు. ఖర్చు భాగా వస్తుందనే ఉద్దేశ్యంతో వ్యవసాయ మార్కెట్ నుంచి పెద్దమోరి వరకు నాలుగువరుసల రహా దారి నిర్మాణం చేపడుతారని సర్వే కూడా చేశా రు. కానీ పట్టణంలో ప్రధాన రహాదారికి ఇరువై పులఉన్న దుకాణాలు రోడ్డువెడల్పులో పోతుం డంతో మంత్రి ఈటల రాజేందర్ ఒప్పుకోలేదు. హుజూరాబాద్ మండలంలోని బోర్నపల్లి శివా రులోని సబ్‌స్టేషన్ పైనుంచి రెండు రోజుల క్రి తం నేషనల్ హైవే అధికారులు కొలతలు నిర్వ



ఈ పొలాల నుంచే వెళ్లనున్న బైపాస్ రోడ్డు

హించారు. బోర్నపెల్లి సబ్‌స్టేషన్ పైనుంచి గ్రా మంలోని మర్రిచెట్టు మీదుగా ఇప్పల నర్సింగా పూర్ ఎల్లమ్మ గుడి వెనుక నుంచి దమ్మక్కపేట గ్రామంలోని మర్రికుంట మీదుగా పరకాల్ క్రా స్ రోడ్డు పైన రైస్‌మిల్లు సమీపంలో కలువనుం ది. ఇప్పటికే చాలా మంది రైతులు తమ భూ ములు పోతాయని ఒకరు, పక్క నుంచే నాలు గు వరుసల రహదారి వెళ్లితే తమ భూములకు డిమాండ్ వస్తుందని మరికొంత రైతులు ఎదురుచూస్తున్నారు. భూమలు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లిస్తామని నేషనల్ హైవే అధి కారులు పేర్కొన్నారు.ఆరు నెలల లో రోడ్డు పనులు జరుగనున్నట్లు తెలిసింది.ఏదేమైనా బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుండంతో పట్ట ణప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



దమ్మక్కపేటలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి వేసిన గుర్తు

ట్రాఫిక్ పోలీస్ ఠాణాను తనిఖీ చేసిన డీఐజీ

కరీంనగర్ క్రైం : కరీంనగర్ రేంజ్ డీఐజీ రవివర్మ గురువారం కరీంనగర్‌లోని ట్రాఫిక్ పోలీస్ ఠాణాను తని ఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులతో పాటు పోలీసుల కిట్‌లను పరిశీలించారు. పోలీస్‌ఠాణా ఆవరణలో మొక్కలను నాటారు. ట్రాఫిక్ పోలీసులు వినియోగిస్తున్న వివిధ రకాల సాంకేతిక పరికరాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి, సిఐలు ఎస్ సదానందం, సీతారెడ్డి, ట్రాఫిక్ పోలీస్ ఠాణా సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న డీఐజీ రవివర్మ



పోలీసు కిట్‌లను పరిశీలిస్తున్న డీఐజీ



ట్రాఫిక్ ఠాణా ఆవరణలో మొక్కను నాటుతున్న డీఐజీ